ప్రజాశక్తి

శుక్రవారం 13 అక్టోబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మంత్రులకు అర్జీ ఇస్తున్న సిపిఎం నాయకులు

కరువు పీడిత జిల్లాగా ప్రకటించాలి

మంత్రులకు, ఎమ్మెల్యేలకు సిపిఎం వినతి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ప్రకాశం జిల్లాను కరువు పీడిత జిల్లాగా ప్రకటించాలని, జిల్లాకు రూ.10 వేల కోట్ల ప్యాకేజీ కేటాయించేలా జడ్పీలో తీర్మానం చేయాలని సిపిఎం జిల్లా ప్రతినిధి బృందం గురువారం సాయంత్రం జడ్పీ సమావేశం వద్ద మంత్రులు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేశారు. ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు తదితరులకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి నేతృత్వంలో పార్టీ నేతలు వినతిపత్రాలు ఇచ్చారు. ఇటీవల సిపిఎం జిల్లా నేతలు దొనకొండ నుంచి ఒంగోలు వరకు అన్ని నియోజకవర్గాలలో పాదయాత్ర నిర్వహించారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఈ సందర్భంగా వినతిపత్రంలో ప్రస్తావించారు. జూన్ నుంచి ఆగస్టు వరకూ ▶ 2లో

ప్రజా సమస్యల పరిష్కారంలో.. జాప్యం వద్దు..

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జున

- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి
- సభ్యులు ప్రస్తావించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జున
- తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు
- మంత్రి ఆదిమూలపు సురేష్
- ప్రశాంతంగా జడ్పీ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజాసమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జున స్పష్టం చేశారు. ఈ విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. స్థానిక దక్షిణ బైపాస్ రోడ్డులోని పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాగార్జునతో పాటు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, బాపట్ల, ప్రకాశం జిల్లాల సంయుక్త కలెక్టర్లు పాల్గొన్నారు. ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యా శాఖ, జిల్లా నీటియాజమాన్య సంస్థ, వ్యవసాయ శాఖల కార్యకలాపాలపై సమావేశంలో చర్చించారు. సభ్యులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను మంత్రులు, ప్రజాప్రతినిధులకు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు వివరించారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని రీతిలో డివిటి ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూ.2.35 లక్షల కోట్లను సంక్షేమ కార్యక్రమాల రూపంలో ప్రజలకు పారదర్శకంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించడంపై అధికారులు మరింత శ్రద్ధ పెట్టాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి సూచించారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు

రానున్న రోజుల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రణాళిక రూపొందించి ▶ 2లో

ఇళ్లకు సంబంధించిన శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు

సొంతింటి కల సాకారం చారిత్రాత్మకం ▶ 8లో

త్రిపురాంతకం వద్ద జిల్లాకు చేరిన సాగర్‌జలాలు

జిల్లాకు చేరిన సాగర్ జలాలు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

తాగునీటి కోసం విడుదల చేసిన సాగర్ జలాలు గురువారం తెల్లవారుజామున 83/5 మైలురాయి దగ్గర జిల్లాలోని త్రిపురాంతకం చేరాయి. ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాలకు కలిపి మొత్తం 5 టిఎంసిల నీటిని విడుదల చేసినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ రామకృష్ణ తెలిపారు. వచ్చిన నీటిని స్టోరేజ్ చేసుకొని జనవరి వరకు తాగునీటి అవసరాల కోసం సరఫరా చేయనున్నట్లు ఆయన తెలిపారు.

డివైడర్‌ను ఢీకొట్టి..బొలెరోపై పడి..

- అదుపుతప్పిన ద్విచక్రవాహనం
- బొలెరోలో వ్యక్తితో పాటు మోటారుసైక్లిస్టు కూడా మృతి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

బైక్‌పై వెళుతున్న యువకుడు రోడ్డుపై ఉన్న కంకరని తప్పించబోయి అదుపుతప్పి డివైడర్‌ని ఢీకొట్టాడు. అనంతరం గాల్లోకి ఒక్కసారిగా ఎగిరి.. ఎదురుగా వస్తున్న బొలెరో వాహనంపై బైక్‌తో సహా పడ్డాడు. వేగంగా పడటంతో బొలెరో వాహనం అద్దం పగిలి.. అందులో ఉన్న వ్యక్తిపై బైక్ పడటంతో ఆ తీవ్రతకు బొలెరోలో ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్‌పై ఉన్న యువకుడిని 108లో గుంటూరు తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. ఈ ఘటన గురువారం సాయంత్రం జరిగింది.

ఘటనాస్థలంలో బొలెరో వాహనం, బైక్.. మృతిచెందిన సమీర్‌శర్మ, అబ్దుల్‌బాషా

మార్టూరు ఎస్ఐ కోడూరి కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. చిలకలూరిపేట మండలం, పోతవరం గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్‌బాషా ఎలక్ట్రికల్ పనుల కాంట్రాక్ట్ నిర్వహిస్తున్నాడు. తమ జనరేటర్‌కి అవసరమైన టైర్లు మార్టూరులో కొనుగోలు చేసి.. జాగర్లమూడి వెళ్లే రోడ్డులో ఉన్న మెకానిక్ వద్ద వేయిద్దామని తన కుమారుడు ఫారూఖ్‌తో కలిసి వెళుతున్నాడు. ఈ క్రమంలో వీరి బొలెరో వాహనం ఇంటూరి రెసిడెన్స్ సమీపంలోకి రాగానే ఎదురుగా బైక్‌పై వస్తున్న స్థానిక హరిప్రియ గ్రానైట్ కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తున్న అస్సాం రాష్ట్రానికి చెందిన సమీర్‌శర్మ బైక్ అదుపు తప్పి డివైడర్‌ని ఢీకొట్టింది. అనంతరం ఎదురుగా వస్తున్న బొలెరో అద్దంపై బైక్‌తో సహా ఎగిరిపడ్డాడు. ఈ తీవ్రతకు బొలెరో వాహనంలో ముందు సీట్లో కూర్చున్న షేక్ అబ్దుల్ బాషా(52) అక్కడికక్కడే మతిచెందాడు. బైక్‌పై ప్రయాణిస్తున్న సమీర్‌శర్మ తీవ్రంగా గాయపడ్డాడు. వెనుక వస్తున్న వాహనదారులు క్షతగాత్రుడిని ముందుగా మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో 108లో గుంటూరు తరలిస్తుండగా సమీర్‌శర్మ మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడు స్థానిక గ్రానైట్ ఫ్యాక్టరీలో పనిచేసే ఒరిస్సా కార్మికుడిగా గుర్తించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. రెండు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. జాతీయ రహదారితో పాటు మార్టూరు ▶ 2లో

www.kimshospitals.com

KIMS | INSTITUTE OF VASCULAR SCIENCES

మీరు ఈ సమస్యలతో బాధపడుతున్నారా?



12 సంవత్సరాల అపారా అనుభవము కలిగిన బృందం

డా. నరేంద్రనాద్ మేడా వారి వైద్య బృందం నుండి

డా॥ అజయ్. బి. మోసూర్

M.S General Surgery, DNB Vascular Surgery
Consultant Vascular & Endovascular Surgeon
KIMS Hospitals, Secunderabad.

తేది : 15-10-2023 ఆదివారం

కిమ్స్ హాస్పిటల్స్ నార్త్ బైపాస్ రోడ్, ఒంగోలు

ఉ॥10గం॥ నుండి సా॥ 4గం॥. వరకు అందుబాటులో ఉంటారు

వివరములకు: 77999 80904, 70958 78686

ప్రజాసమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

(మొదటిపేజీ తరువాయి)

సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నాగార్జున సాగర్ కాలువ నుంచి పల్నాడు. గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు కలిపి 5 టిఎంసిల నీటిని విడుదల చేయటంతో ఒక్క చుక్క కూడా వధా కాకుండా తాగు నీటి చెరువులను నింపడంపై దష్టి పెట్టాలన్నారు. రానున్న 10 రోజులు ఎంతో కీలకమని, వ్యవసాయ మోటార్లు ద్వారా నీటిని తోడి చెరువులు నింపాలని, ఆయా ప్రాంతాలలో విద్యుత్‌కు ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టాలని ఎపిసిపిడిఎస్ఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సత్యనారాయణను మంత్రి ఆదేశించారు. ఉపాధిహామీ పనులలో ఎలాంటి అవినీతి జరుగకుండా చూడాలని డ్వామా అధికారులను ఆయన ఆదేశించారు. వెలుగొండ ప్రాజెక్ట్ రెండో పొరంగంలో మిగిలిన 500 మీటర్ల పనులను కూడా త్వరగా పూర్తి చేసేలా చూస్తామన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా రిజర్వాయర్‌కు వీళ్లు ఇచ్చే పనులలో ఎక్కడా అలసత్వం ఉండకూడదని అధికారులకు చెప్పామన్నారు. పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్య భవనాల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇప్పటికే పూర్తయిన భవనాలను వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు
- జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

సభ్యులు ప్రస్తావించిన స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇచ్చి వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధికారులను కోరారు. స్టాండింగ్ కమిటీలలో చర్చించిన అంశాలకు ఈ సమావేశంలో ఆమోదం లభించినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ పి.చంద్రశేఖర్ రెడ్డి, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, ప్రకాశం జిల్లా సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు, బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపలి శివప్రసాద్ రెడ్డి, జడ్పీ సిఈఒ బి జాలిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొట్టి..బొలెరోపై పడి..

(మొదటిపేజీ తరువాయి)

సర్వీస్ రోడ్డులో ట్రాక్టర్లపై ఎర్రమట్టి, కంకర, గ్రానైట్ రాళ్ల వ్యర్థాలు నిత్యం తరలిస్తుంటారు. ముఖ్యంగా కంకర తరలించే ట్రాక్టర్లకు వెనుక వైపు డోర్లు ఉండకపోవడంతో అందులోని కంకర జారి రోడ్లపై జారిపడటంతో ఎన్నో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సర్వీస్‌రోడ్డులో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు ఈ కంకరని దగ్గరకు వచ్చిందాకా గుర్తించకపోవడంతో ప్రమాదాలకు గురయ్యి ప్రాణాలు కోల్పోతున్నారు. గురువారం జరిగిన ప్రమాదం కంకరవల్లేనని స్థానికులు భావిస్తున్నారు.

తపాలా కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-సిఎస్‌పురం

మండలంలోని బోయ మడుగుల గ్రామంలో నూతనంగా మంజూరైన తపాలా కార్యాలయాన్ని ఎంపి టిసి బైరెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచ్ బోట్ల చిరంజీవి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలో ఇంతవరకు పోస్టాఫీసు లేకపోవడం వల్ల పంచాయతీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే బుర్రా మధుసూదనయాదవ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మంజూరు చేసినట్లు తెలిపారు. పంచాయతీలో ఎనిమిది గ్రామాల ప్రజలు డబ్బులు తీసుకోవాలంటే 30 కిలోమీటర్లు వెళ్లేవారన్నారు. సెల్‌టవర్ కూడా మంజూరు చేయించినట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తులు సర్పంచ్ ఎంపీటీసీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది, గ్రామపెద్దలు, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

బాలినేని దృష్టికి పలు సమస్యలు

ప్రజాశక్తి-కొత్తపట్నం



బాలినేనికి అర్జీలు ఇస్తున్న ప్రజలు

కొత్తపట్నం మండలం గుండమాల గ్రామంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయా లేదా తెలుసుకునేందుకు చేపట్టిన గడప గడపకూ ప్రభుత్వం రెండో రోజు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలినేని దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చారు. పాదర్తి రెవెన్యూ పరిధిలో 2014 సంవత్సరంలో అప్పటి టిడిపి ప్రభుత్వం ఎస్సీలకు 121 మందికి పట్టాలు ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధం చేసింది. అందులో 37 మంది పొజిషన్లో వెళ్లారు. మిగిలిన 80 మందికి రెవెన్యూ అధికారులు పొజిషన్ చూపించడంలో తీవ్ర అలసత్వం వహిస్తున్నారని పాదర్తి గ్రామ సర్పంచ్ భర్త కట్ట శేఖర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తహశీల్దారు రమణారావుతో మాట్లాడి వారం రోజుల్లో పొజిషన్ చూపిస్తామని హామీ ఇచ్చారు. మోటుమాల గ్రామంలో కంసాని విజయలక్ష్మి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుంటే ఆమెకు లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేసి, వారి పిల్లలను పీజీ పూర్తయ్యే వరకు చదివిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో మిగిలిపోయిన ఇళ్లకు రెండో రోజు ఇంటింటికీ వెళ్లి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైకల్యం కలిగిన మహిళకు ప్రభుత్వం పంపిణీ చేసే పెన్షన్‌తో పాటు అదనంగా నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గుండమాల నుంచి బీచ్‌కు వెళ్లడానికి రోడ్డు జిల్లా పరిషత్ నిధుల నుంచి మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామన్నారు. సర్వే నెంబర్ 81/డి 4 పాయికారి తిప్పలోని 200 ఎకరాల భూమిని ఒక్కొక్కరికి రెండు ఎకరాలు చొప్పున 90 మందికి పట్టాలు పంపిణీకి సిద్ధం చేసినట్లు తెలిపారు. మొదటిరోజు గడప గడపకూడా మ ప్రభుత్వంలో ప్రజలు అడిగిన సమస్యకు స్పందించిన ఎమ్మెల్యే బాలినేని రెండోరోజే ఆ పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి, ఆళ్ల రవీందర్‌రెడ్డి, మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వాయల మోహన్ రావు, గ్రామ సర్పంచ్ కారాని జయరావ్, ఎంపీడీవో పి సుజాత, మోటుమాల సర్పంచ్ గోపిరెడ్డి, పిఆర్ డిఈ శివరామకృష్ణ, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వరరెడ్డి, లావణ్య, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి: సిఐ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పామూరు: రవాణా రంగ కార్మికులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని పామూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె శ్రీనివాసరావు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో సిఐ కార్యాలయం వద్ద డ్రైవర్ల అవగాహన సదస్సు షేక్ మస్తాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రవాణా రంగంలో ఆటో, టాటా మ్యాజిక్, బ్యాటరీ ఆటోలకు పర్మినెంట్ కాగితాలు, డ్రైవింగ్ లైసెన్సులు తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు. ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడకుండా ప్రజలకు సహకరించాలని, మద్యం ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రయాణికులతో మంచిగా మెలగాలని ఆయన అన్నారు. చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినచో అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ తోటి డ్రైవర్లతో ఐకమత్యంతో వివాదాలు లేకుండా మెలగాలని, అన్నారు. ఈ సదస్సులో సిఐటియు మండల కార్యదర్శి కె మాల్యాద్రి, ఆటో యూనియన్ మండల అధ్యక్షులు షేక్ మస్తాన్, అన్ని ప్రాంతాల ఆటో నాయకులు సుల్తాన్, ఖాదర్ బాషా, మాధవ, కొండయ్య, నారాయణ పాల్గొన్నారు.

కరువు పీడిత జిల్లాగా ప్రకటించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే అన్నాకు అర్జీ ఇస్తున్న సిపిఎం నాయకులు

వర్షాలు సరిగా పడనందున కరువు పరిస్థితులు తలెత్తాయని, పంటల సాగు లేదని, కూలీలకు కూడా పనులు లేకుండా పోయాయన్నారు. కరువు జిల్లాగా ప్రకటించి సహాయకచర్యలు చేపట్టాలని కోరారు. వర్షాభావం కారణంగా భూగర్భజలాలూ అడుగంటాయని పేర్కొన్నారు. అనేక ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ట్యాంకర్లకు రూ.130 కోట్ల బకాయిలు తమ దృష్టికి వచ్చాయన్నారు. వాటిని విడుదల చేయాలని కోరారు. 729 గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్య ఉందని, నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జీవాలకూ నీరు అందుబాటులో లేదన్నారు. యుద్ధప్రాతిపదికన తాగునీటి నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. వెలిగొండ ప్రాజెక్టును ఈ సీజన్‌లోనే పూర్తి చేసి.. నీటిని విడుదల చేయడానికి చర్యలు చేపట్టాలని కోరారు. నిర్వాసితులకు పునరావాసం, ప్యాకేజీలు అందించాలని కోరారు. గుండ్లకమ్మ గేట్లు మరమ్మతులు చేపట్టాలన్నారు. పాలేటిపల్లి, సంగమేశ్వర ప్రాజెక్టులను చేపట్టాలని సూచించారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. జిల్లాలో గిరిజనులు, దళితులు, వెనుకబడిన వర్గాలు, మహిళలపై దాడులను అరికట్టాలని పేర్కొన్నారు. జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించి రూ.10 వేల కోట్లు ప్యాకేజీ ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జామాయిల్, సుబాబుల్, ఇతర పంటలకు గిట్టుబాటు ధరలు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరారు. విద్య, వైద్య రంగాల్లోనూ అనేక సమస్యలున్నాయని, వాటిని పరిష్కారం చేయాలని కోరారు. నడికుడి-కాళహస్తి రైల్వేలైను పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఒంగోలు-దొనకొండ, గిద్దలూరు-బాకరావుపేట లైన్ పనులు చేపట్టాలన్నారు. నివాస ప్రాంతాలు, ముఖ్యంగా పేదలు ఉండే ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కంకణాల ఆంజనేయులు, నాయకులు రఘురామ్, బాలకోటయ్య, రమాదేవి, కల్పన, కేవీ.బాబు, వినోద్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.

IA NO :218/2022 IN
OS NO: 185/2018
మరియు
IA NO: 768/2022 IN
IA NO :218/2022 IN
OS NO :185/2018

పోకల రాజు ....వాది
మరియు
తోటపల్లి సుబ్బారావు(డైడ్) మరియు 2 ఇతరులు ...ప్రతివాదులు

To,
3వ ప్రతివాది ..
తోటపల్లి అరుణ్ కుమార్
తండ్రి (లేటు) తోటపల్లి సుబ్బారావు
హిల్ టవర్స్,సీతారాంపురం ఒంగోలు టౌన్,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ల దావాలో మూడో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా పంపిన నోటీసులు తీసుకోనందున మీకు నోటీసులు జారీ చేయు నిమిత్తం తేదీ. 16.10.2023 కి వాయిదా వేసి, మీకు నోటీసును పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచ వలసిందిగా ఉత్తర్వులు ఇచ్చిఉన్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదీన ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో స్వయంగా గాని లేదా గాని ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలియపరచు కొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు ..
షేక్ అజీజ్
న్యాయవాది
ఒంగోలు, ప్రకాశం జిల్లా
సెల్ నెం: 9440187178

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నా పేరు జిలకర నాగయ్య @ నాగేశ్వరరావు తండ్రి (లేటు) చిన కోటయ్య, నాది చదలవాడ గ్రామం, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా, నివాసం. నా యొక్క తాకట్టు దస్తావేజు నెం.4881/2012రు మరియు సదరు తాకట్టు దస్తావేజుకు చెల్లు రశీదు నెం. 1698/2020 గల ఒరిజినల్ డాక్యుమెంట్లు, నేను మంగమూరుడొంక నుండి ఆర్టీసీ డిపోకు ఫోవు మార్గమద్యంలో నా యొక్క డాక్యుమెంట్స్ పోయినవి. ఎంత ప్రయత్నించి నా అవి దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది చిరునా మా కు గాని ఫోన్ నెంబర్ గాని తెలియపరచగలరు

ఇట్లు
జిలకర నాగయ్య @ నాగేశ్వరరారావు
తండ్రి (లేట్) చిన్న కోటయ్య చదలవాడ గ్రామం
నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా
సెల్ : 9985148332, 9440232009

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
H.M.O.P. No. 80 of 2023

BETWEEN:
Yanamala Satyavani ...Petitioner
AND
Yanamala Mohan ... Respondent

NOTICE

To
Yanamala Mohan, S/o.Malyadri, age 41 years, Occ: Private employee, R/o.BC Colony, Near Anjaneya Swamy Temple Opposite, Mahadevapuram Village, Kandukuru Mandal, Prakasham District, Andhra Pradesh.

That the petitioner filed the above HMOP against you. Inspite of summons sent to you, you are evading to receive the summons on one or other pretext. Take note that the above HMOP is posted on 30-10-2023. If you fails to appear before this Hon'ble Court either person or through the counsel on 30-10-2023 at 10.30 AM the matter will be determined exparte.

By order of the court.

Kothagudem
Date : 11-10-2023

K. PULLAIAH
N.RAMAKRISHNA RAO
Advocates for Petitioners,
Kothagudem.

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో..

EP : 64/2022
IN
OS : 111/2022

BETWEEN :
పోతిన శ్రీదేవి ... DHR
VS
నక్కల పద్మావతి మరియు ఇద్దరు ..... JDR'S

శ్రీ కోర్టు వారి ఆదేశానుసారం ఈ దిగువన షెడ్యూల్ ఆస్తినిపై కోర్టు నందుది : 06-11-2023న ఉదయం :10:30నిములకు వేలం జరపబడునని ఇందు మూలముగా తెలియజేయుటమైనది. ఆసక్తి కలవారు ది : 6-11-2023న ఉదయం :10:30 నిము.లకు శ్రీ కోర్టువారిఎదుట హాజరై పాటలో పాల్గొనవలసినది.

షెడ్యూలు

నరసరావుపేట R డిస్ట్రిక్ట్ - బాపట్ల స.డి - చీరాల మండలం గవినివారిపాలెం పంచాయితీ, - గవినివారిపాలెం గ్రామమునకు సంబంధించిన డోర్NO :176/6, మొత్తం య. 0.53 సెంట్లలో య 0.22 సెంట్లు మెట్ట భూమికి హద్దులు.

తూర్పు : జంగిలి రామయ్య గారి భూమి హద్దు
దక్షిణం : కొమ్మన బోయిన శ్రీనివాసరావు గారి భూమి హద్దు
పడమర : నక్కల ఏడుకొండలు గారి భూమి హద్దు
ఉత్తరం : నక్కల సుందరమ్మ గారి మిగులు భూమి హద్దు

ఈ హద్దుల మధ్యగల య. 0.22 సెంట్ల మెట్ట భూమికి ప్రవేశం మరియు అన్ని సౌలభ్యం హక్కులతో సహా.

వేలం తేదీ : 06-11-2023
Hearing Date : 14-11-2023

ఇట్లు..
JASTI SREENATH . Advocate ,
Room no 30,
Balaji gold and silver Market near Axis Bank,
RR road chirala.
Cell : 7013585185

బ్రిడ్జి గోడను ఢీకొన్న బస్సు

- హైవే పై బర్రెను ఢీ కొట్టిన వైనం
- డ్రైవర్‌కు తీవ్ర గాయాలు
- ప్రమాదం నుంచి బయటపడ్డ 40 మంది ప్రయాణికులు

బ్రిడ్జి గోడమీదకు దూసుకెళ్లిన బస్సు దృశ్యం

ప్రజాశక్తి-శింగరాయకొండ

అది తెల్లవారుజామున గాడ నిద్రలో ప్రయాణికులు ఉండగా ఒక్కసారిగా బస్సు ఎక్కడో గోడ ఎక్కిందని తెలుసుకొని స్లీపర్ బస్సులో నుంచి తొంగి చూసి భయాందోళనకి గురైన సంఘటన జరుగుమల్లి మండలం కేబిట్రగుంట గ్రామం వద్ద గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే తిరుపతి నుంచి విజయవాడకు వెళుతున్న శ్రీకష్ణ ట్రావెల్స్ స్లీపర్ కోచ్ ప్రవేట్ బస్సు ప్రమాదానికి చోటుచేసుకుంది. జాతీయ రహదారి మీద బస్ ముందు ఒక మోటార్ బైక్ వెళుతుండగా గేదె అడ్డం వచ్చింది. బైకు ముందుకు వెళ్ళగా ట్రావెల్స్ బస్సు ఆ గేదెను తప్పించబోయి గేదెను ఢీకొట్టడంతో పాటు బస్సును పక్కకు తిప్పే ప్రయత్నంలో కలికివై బ్రిడ్జి వద్ద మొదటలో ఉన్న బ్రిడ్జి గోడ మీదకు బస్సు ఎక్కేసింది. ముందువైపు డ్రైవర్ కష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. బస్సులో ఉన్న 40 మంది ప్రయాణికులు స్లీపర్ కోచ్ కావడంతో నిద్రపోతున్న వారంతా ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచి అద్దాలు పగలగొట్టుకొని బయటపడ్డారు. ఆ అద్దాలు పగలగొట్టే సమయంలో ప్రయాణికులకు సైతం స్వల్ప గాయాలైనట్లు తెలుస్తుంది. బస్సు ప్రమాదానికి గురి కావడంతో ప్రయాణికులంతా 40 మంది రోడ్డు మీద గంటపాటు వెనుక వస్తున్న బస్సులు కోసం ఎదురుచూసి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. హైవే పోలీసు పెట్రోలింగ్ వాహనం అక్కడకు చేరుకొని జాతీయ రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పక్కకు మళ్ళించారు. గాయపడిన డ్రైవర్ కష్ణను హైవే అంబులెన్స్‌లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. దిమ్మెనీ బస్ బలంగా ఢీకొట్టడంతో డ్రైవర్‌కు కాలు విరిగినట్లు తెలుస్తుంది. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు.

ఆటో బోల్తా, 10 మందికి గాయాలు

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

ఆటో బోల్తా పడి 10 మంది వ్యవసాయ కూలీలకు గాయాలైన ఘటన మండలంలోని ఎల్లుపల్లె గ్రామ సమీపాన గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని పాములపల్లె గ్రామ వ్యవసాయ మహిళా కూలీలు రోజువారి మాదిరిగా వ్యవసాయ పనుల నిమిత్తం ఆటోలో ఎల్లుపల్లె గ్రామానికి ప్రయాణమయ్యారు. ఎల్లుపల్లె వద్ద వ్యవసాయ కూలీలను తీసుకు వెళుతున్న ఆటో ఎదురువచ్చిన కుక్కను తప్పించ బోయి ఆటో బోల్తా పడింది.ముగ్గురికి బలమైన గాయాలు కాగా 10 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని గిద్దలూరు ఓ ప్రయివేటు వైద్య శాలకు తరలించి చికిత్స నిర్వహిస్తూన్నారు. గాయపడిన వారంతా మహిళ కూలీలే. ప్రమాదానికి గురైన ప్యాసింజర్ ఆటోలో 20 మందికి పైగా కూలీలు ఉన్నట్లు సమాచారం.

వైద్యం వికటించి బాలింత మృతి

ప్రజాశక్తి-బాపట్ల

వైద్యం వికటించి బాలింత మతి చెందిన సంఘటన గురువారం స్థానిక సజన ప్రైవేటు వైద్యశాలలో జరిగింది. మతురాలి బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం కర్లపాలెం మండలం కట్టవాదకు చెందిన కాంద్రు మరియమ్మ (25)అనే మహిళ కాన్పు కోసం ఈ నెల 10న సజన ఆస్పత్రిలో చేరారు. 11న ఆమెకు ఆపరేషన్ చేశారు. మగ శిశువుకు జన్మనిచ్చింది. తాజాగా గురువారం బాలింతకు వైద్యం చేస్తున్న నేపథ్యంలో వైద్యం వికటించి మతి చెందినట్లు మతురాలి కుటుంబ సభ్యులు ఆరోపించారు. వివాహమైన పదేళ్లకు గర్భం దాల్చి మగ శిశువుకు జన్మిచ్చిన ఆనందం గంటల వ్యవధిలోనే బాలింత మతితో ఆవిరైపోయిందని కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు. బాలింత మతిపై కేసుల వరకు వెళ్లకుండా ఆసుపత్రి వర్గాలతో రాజీ కుదుర్చుకుని బాలింత మతదేహాన్ని కుటుంబ సభ్యులు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.

రైలు కిందపడి మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-దొనకొండ

రైలుకిందపడి మహిళ ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన సంఘటన దొనకొండలోని రైల్వే అండర్ పాస్ వంతెన వద్ద గల రైలు పట్టాలపై బుధవారం రాత్రి జరిగింది. అందిన సమాచారం మేరకు దొనకొండ గుట్టమీదపల్లి గ్రామంకు చెందిన డేవిడ్ రీటామేరి(55) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతూ వైద్యం పొందుతుంది. ఈ నేపథ్యంలో ఆమె ఆరోగ్య పరిస్థితి కుదుట పడకపోవటంతో తద్వారా వచ్చే బాధను తట్టుకోలేక నాచావుకు ఎవ్వరూ కారణం కాదు నేను ప్రతిరోజు ఈ బాధను తట్టుకోలేక చనిపోవాలని నిర్ణయించుకొని ఆత్మహత్య చేసుకుంటున్నాని సూసైట్‌నోట్ రాసి చేతిలో పెట్టుకొని అర్ధరాత్రి కుటుంబ సభ్యులు నిదిస్త్రుండగా రైలుకిందపడి మృతి చెందింది. కుటుంబ సభ్యులకు ఉదయం లేవగానే ఆమె కనబడకపోవటంతో వెతుకుతూ రైలు పట్టాలపై పడి ఉన్న ఆమె మృతదేహాన్ని చూశారు. రీటామేరి వైసీపీ మహిళా నాయకురాలు కావటంతో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆమె మృతదేహాన్ని చూసి ఆవేదన చెందారు. దొనకొండ జీఆర్‌పీ ఇన్‌చార్జి పూర్ణమహేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రీటా మేరి

జూదరులపై సెబ్ అధికారుల దాడి

కొండపి : పేకాట ఆడుతున్న వారిపై సెబ్ అదికారులు దాడి చేసిన సంఘటన మండలంలోని గోగినేనివారిపాలెంలో చోటు చేసుకుంది. సెబ్ అదికారులు తెలిపిన వివరాల ప్రకారం గోగినేనివారిపాలెం పేకాట ఆడుతున్నట్లు పక్క సమచారం రావడంతో ఆ ప్రదేశానికి వెళ్లి పేకాట ఆడుతున్న ఐదుగురిని ఆదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 15300 నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో సెబ్ అధికారులు పాల్గొన్నారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సిఐ శ్రీనివాసరావు

ఉరేసుకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-సిఎస్ పురం

మండలంలోని వి.బైలు గ్రామంలో గురువారం ఉరేసుకొని ఓ వ్యక్తి మతి చెందాడు. వివరాల ప్రకారం.. వి.బైలు గ్రామానికి చెందిన పూసలపాటి ఫ్రాన్సిస్(47) అనే వ్యక్తి కుటుంబ సమస్యల కారణంగా మద్యం మత్తులో తన ఇంట్లోనే ఉరేసుకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు అతని అత్త కోలా కాంతమ్మతో ఘర్షణ పడి ఆమెను కర్రతో తలపైన బలంగా కొట్టి గాయపరిచాడు. ఆమెను చికిత్స నిమిత్తం ఒంగోలు వైద్యశాలకు తీసుకెళ్లారు. దీనితో భయపడి ఇంట్లోకెళ్లి తలుపు గడియవేసి తాడుతో ఉరేసుకొని మృతిచెందాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఫ్రాన్సిస్ తన భార్య సహా చెన్నయ్‌లో పారిశుధ్య పనులు ప్రైవేటుగా చేసేవారు. నాలుగు రోజుల క్రితం గ్రామానికి వచ్చాక ఈ పరిణామాలు జరిగాయి. పామూరు సీఐ శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుని బంధువులు వచ్చేంతవరకు సంఘటనా స్థలంలోనే ఉండి తాళాలు పగలకొట్టి తాడుకు వేలాడుతున్న మృతదేహాన్ని కిందకు దించారు. సిఐ శ్రీనివాసరావు వెంట ఎస్ఐ అనిల్‌కుమార్, రైటర్ ప్రసాద్, రాధాకృష్ణ ఉన్నారు.

చెట్ల మొద్దుల కింద ఉన్న కొండచిలువ

అర్ధరాత్రి కొండచిలువ కలకలం

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి–ఒంగోలు రహదారిలోని లక్ష్మి శ్రీనివాస హాస్పిటల్ సమీపంలోని లక్కీశెట్టిపాలెంలో ఓ ఇంట్లో ఆరు అడుగుల కొండచిలువ అర్ధరాత్రి హల్‌చల్ చేసింది. ఇంట్లో చెట్ల మొద్దుల కిందకు వెళ్లిన కొండచిలువను గుర్తించిన స్థానికులు భయంతో అందోళన చెందారు. ఈ విషయాన్ని ఇంటి యజమాని ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. గురువారం ఫారెస్ట్ సిబ్బంది వచ్చి కొండచిలువను పట్టుకొని అడవిలో వదిలారు.

ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-పొదిలి

పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన పెంచుకోవాలని పొగాకు బోర్డు దక్షిణ ప్రాంత తేలిక నేలల ప్రాంతీయ అధికారి ఎం.లక్ష్మణరావు అన్నారు. గురువారం స్థానిక వేలం కేంద్రంలో వేలం నిర్వహణ అధికారి జి.గిరి రాజకుమార్ అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హజరైన ఎం లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రస్తుత పొగాకు మార్కెట్ ధరలను స్థిరమైన ఆదాయ వనరులుగా రైతులు పరిగణించరాదని తెలిపారు. పలు అంతర్జాతీయ అంశాల మీద అంశాల మీద వివిధ దేశాలలోని పొగాకు సాగు దిగుబడి నాణ్యత అంశాలను అనుసరించి పొగాకు మార్కెట్ ధరలు ఉంటుందని తెలియపరిచారు. గత దర్శి కషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం జాహ్నవి మాట్లాడుతూ శనగకు కూడా మార్కెట్లో మంచి రేటు ఉంది కాబట్టి శనగ కూడా పొగాకు పంటకు మంచి ప్రత్యామ్నాయ పంటగా చెప్పవచ్చని సూచించారు. మరో శాస్త్రవేత్త డాక్టర్ జి ఆదిలక్ష్మి మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు రైతులు విధిగా మట్టి, నీటి నమూనా పరీక్షలు తప్పక చేయించుకోవాలని తెలిపారు ఫలితాల ఆధారంగా మాత్రమే వంగడాల రకం మరియు పంటలను వివరించారు. ఈ కార్యక్రమంలో పొదిలి పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ వేణు, ఉద్యానవనశాఖ అధికారి సంధ్య, పీకే వీరభద్ర కనిగిరి వేలం నిర్వహణ అధికారి పికె వీరబధ్ర, ఒంగోలు ఆర్ఎం ఆఫీస్ ఏఎస్ జె తులసీ, కనిగిరి, పొదిలి సీనియర్ గ్రేడింగ్ అధికారులు బి కోటేశ్వరరావు, మేడా కిరణ్, కనిగిరి పొదిలి వేలం కేంద్రాల రైతులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న వక్తలు

'ఉపాధి'కి రూ.2.5 కోట్లు కేటాయించాలి : వ్యకాస

మండల పరిషత్ వద్ద నిరసన తెలుపుతున్న వ్యకాస నాయకులు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం నిర్వర్యం చేసే కుట్ర చేస్తుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ఆరోపించారు హనుమంతునిపాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ. 2.50కోట్లు నిధులు కేటాయించాలని ఉపాధి పని చేస్తున్న కూలీలకు కనీసం రోజుకు 600 తగ్గకుండా కూలివ్వాలని సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని పని ప్రదేశంలో మౌలిక వసతులు, ప్రమాద భీమా తదితర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కషి చేయాల్సి ఉందన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచేటువంటి చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం మెరుగైనటువంటి ప్రజల జీవన స్థితిగతులు ఆరోగ్యం చూడలేదన్నారు. ఇప్పటికైనా పాలకులు తమ సిద్ధ శుద్ధిని నిరూపించుకోవాల్సి ఉందని లేకుంటే ఎన్నికల సమయంలో ప్రజలు ఎవరిని ఎక్కడ ఉంచాలో నిరూపిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గురునాథం రాములు ఉపాధి కూలీల సంఘం నాయకులు కత్తి మత్తయ్య కెవిపిఎస్ నాయకులు కత్తి ఏ బు సుబ్బులు వినయ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్‌లో పనిచేయుచున్న వేమూరి రమణయ్య ఉపాధ్యాయుడిగా ఎన్నికైన సందర్భంగా గురువారం పాఠశాలలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు మంచి పౌరులను తయారు చేయడంతోనే వారికి గుర్తింపు వస్తుందన్నారు. ఉత్తమ పౌరులను తయారు చేసే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షులు కల్లం సుబ్బారెడ్డి, హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కరిముల్లా బేగ్, ఉపాధ్యాయులు బివి రెడ్డి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సన్మానిస్తున్న దృశ్యం

నా మట్టి - నా దేశం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలం మండల పరిషత్తు కార్యాలయంలో నా మట్టి–నా దేశం కార్యక్రమం గురువారం నిర్వహించారు. మండలంలోని అన్నీ గ్రామ పంచాయతీల నుంచి సేకరించిన మట్టి కలశంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎంపీపీ కడప లక్ష్మీ, ఎంపీడీవో హేమలత, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వాలంటీర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నా మట్టి నా దేశం కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది

పనిచేయని ఏపీ పోలీస్ సేవా యాప్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఈ యాప్ ప్రతి ఒక్కరికి కొండంత ధైర్యాన్ని ఇస్తుందని ఎటువంటి ప్రమాదం, సమస్య వచ్చినా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లకుండానే క్షణాల్లో పోలీసులకు ఫిర్యాదు చేసే అద్భుతమైన అవకాశం ఇందులో ఉంది. అదే 'ఏపీ పోలీస్ సేవ' మొబైల్ యాప్. అన్ని పోలీస్ స్టేషన్లను అనుసంధానిస్తూ ఈ యాప్ రూపొందించారు. ఈ యాప్‌ను ఫోన్లో ఇన్‌స్టాల్ చేసుకుంటే.. పోలీస్‌స్టేషన్ ద్వారా లభించే అన్ని రకాల సేవలను ఇంటి దగ్గర నుంచే పొందవచ్చు. అందుకే మొబైల్‌లో ఈ యాప్ ఉంటే మన వెంట పోలీస్ ఉన్నట్టే అని సీఎం జగన్ మోహన్‌రెడ్డి గొప్పగా చెప్పి 2020 సెప్టెంబరు 21న ఈ యాప్ ప్రారంభించారు. కానీ అధికారులు ఈ యాప్ నిర్వహణపై శ్రద్ధ మరిచారు. తరచూ ఈ యాప్ పని చేయనందున సమాచారం ప్రజలకు అందుబాటులో ఉండటంలేదు. నెల రోజులుగా ప్రజలతో పాటు వివరాలు అప్‌లోడ్‌కు పోలీస్ సిబ్బంది అష్టకష్టాలు పడుతున్నారు. అవసరానికి పోలీస్‌స్టేషన్‌కు వెళితే కొందరు సిబ్బంది చేతులు తడపందే సంబంధిత పత్రాలు చేతికివ్వడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీస్ సేవా యాప్ ద్వారా ఉన్న చోట నుంచే వేధింపులు, నేరాలు, ట్రాఫిక్ ఇబ్బందులు, పోలీస్ సేవల్లో లోపాలపై ఫిర్యాదు చేయొచ్చు. చేసిన వెంటనే ఐడీ నెంబర్‌తో సహ ఫిర్యాదుదారు మొబైల్‌కు మెసేజ్ మెసేజ్ వస్తుంది. అలాగే సమస్య ఎన్ని రోజుల్లో పరిష్కరిస్తారని కూడా తెలియజేస్తారు. పిటిషన్ ఏ స్థాయిలో ఉందన్న విషయాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునే వెసులుబాటు కల్పించారు. ఎఫ్ఐఆర్ కోసం స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా యాప్ ద్వారా సులభంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు. దీని వల్ల నిందితుడి న్యాయవాది ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయించడం సులువుగా ఉంటుంది. రహదారి భద్రత పరంగా ఇందులో అనేక వివరాలు ఉన్నాయి బ్లాక్ స్పాట్, ప్రమాదాల మ్యాపింగ్, రోడ్డు భద్రత గుర్తులు, బ్లడ్‌బ్యాంక్, డయాలసిస్ కేంద్రాలు, ఆసుపత్రులు, మందుల దుకాణాల సమాచారం దీని ద్వారా తెలుసుకోవచ్చు. పోలీస్ స్టేషన్లో ప్రజలకు అందించే 87 రకాల సేవలను ఇందులో పొందుపరిచిన వీటిపై ప్రజలకు అవగాహన కల్పించకపోవడం, తరచూ యాప్ సక్రమంగా పని చేయనందున పోలీస్ స్టేషన్లకు ప్రజల తాకిడి తగ్గటం లేదు.

ఆరోపణలకు అవకాశం..

సేవ యాప్ పనిచేస్తే అందులో ఎఫ్ఐఆర్ డౌన్లోడ్ చేసుకుని కేసులోని నిందితుడి తరపున న్యాయవాది కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తారు. ఎఫ్ఐఆర్ నిందితుడి చేతికి అందకుండా యాప్ పని చేయనప్పుడు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిందే అవసరం. కనుక సిబ్బంది అడిగినంత ఇవ్వాల్సిందే జిల్లా వ్యాప్తంగా అనేక పోలీస్ స్టేషన్లో ఈ వ్యవహారం నడుస్తుంది. అవసరం కనుక నోరు మెదపకుండా ఇచ్చి తెచ్చుకున్న సంఘటన అనేకం ఉన్నాయి.

మాట్లాడుతున్న ఆరోగ్యవేదిక కన్వీనర్ డాక్టర్ రఘుచంద్

ఆరోగ్యవంతంగా జీవించాలి

ప్రజాశక్తి - పంగులూరు

విద్యార్థులంతా ఆరోగ్యంగా జీవిస్తే దేశం ఆరోగ్యవంతంగా ఉంటుందని ప్రజారోగ్య వేదిక జిల్లా కన్వీనర్ డాక్టర్ కె రఘుచంద్ అన్నారు. స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జంక్ ఫుడ్, బయట ఆహారాలు తినటం ద్వారా అనారోగ్యం పాలౌతారని సూచించారు. ఇంటి ఆహారాలు మాత్రమే తింటే ఆరోగ్యం బాగుంటుందని చెప్పారు. బాచిన సుబ్బారావు కుమారుడు ఎన్నారై మహేష్ సహకారంతో ఏడాది పాటు విద్యార్థులకు అవసరమయ్యే అన్ని రకాల హెూమియో మందులను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు శ్రీగిరి శ్రీనివాసరావు, బాచిన నారాయణరావు, దుర్గాప్రసాద్, భాస్కర మూర్తి, ఎన్‌విడివి ప్రసాద్, సిహెచ్ వసుంధర దేవి పాల్గొన్నారు.

షాడోస్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం

బాలబాలికలు సమానం

ప్రజాశక్తి - చీరాల

అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా షాడోస్ సంస్థ ఆధ్వర్యంలో సేవ్ గర్ల్ చైల్డ్ ప్రోగ్రాం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవిడ్సన్ సాల్మన్ మాట్లాడుతూ బాల, బాలికలను సమానంగా చూడాలని అన్నారు. భ్రూణ హత్యలను నివారించాలని అన్నారు. షాడోస్ కోఆర్డినేటర్ రాజా సాల్మన్ మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టకముందే చంపితే లేదా పుట్టిన తర్వాత పట్టించుకోకపోతే భవిష్యత్తులో మనకు కుమార్తె, సోదరి, భార్య లేదా తల్లి ఎలా పొందుతామని ప్రశ్నించారు. పురుషాధిక్య స్వభావాన్ని తొలగించాలని అన్నారు. ఆడపిల్లలను రక్షించే ప్రచారంలో చురుగ్గా పాల్గొనాలని కోరారు. తల్లిదండ్రులు మనసు మార్చుకోవాలని అన్నారు. తమ కుమార్తెల పోషణ, చదువు, జీవన విధానం మొదలైన వాటిని నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఏరియాస్ నుంచి వచ్చిన వాలంటీర్స్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సహ కమిషనర్ శామ్యూల్ జోనాథన్

స.హ చట్టాన్ని రక్షించుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల

సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలు అధికార యంత్రాంగం జవాబు దారీ తనాన్ని మరింత పెంచాలని రాష్ట్ర సమాచార కమిషనర్ పి శామ్యూల్ జోనాథన్ కోరారు. సమాచార హక్కు చట్ట ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ కళాశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు కళాశాల ఇన్ చార్జ్ ఏడి కోటేశ్వరరావుఅధ్యక్షత వహించారు. సహ చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లోని రికార్డులను పరిశీలించే అధికారం కూడా ప్రజలకు ఉందని వివరించారు. ఫోరం కార్యదర్శి పిసి సాయిబాబు మాట్లాడుతూ స.హ చట్టం అటకెక్కకుండా పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఆచార్య లాల్ అహ్మద్, కోటేశ్వరరావు, బాలాజిరెడ్డి, దేవిడ్ రాజు, రాజారావు, చిత్రకారుడు జీవీ, ప్రసన్నంజనేయులు, అర్జున్, శేఖర్ పాల్గొన్నారు.

విభిన్న ఆహ్వానం

- తన జీవిత కాలాన్ని నిర్ణయించుకున్న డాక్టర్ పాలేటి
- అక్టోబర్ 14న మరణ దినోత్సవ వేడుకలు ఆహ్వానం

ప్రజాశక్తి - చీరాల

డాక్టర్ పాలేటి

సుదీర్ఘ రాజకీయ వేత్త, మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు తీసుకునే నిర్ణయాలు విభిన్నంగా ఉంటాయి. అందుకు తగ్గట్లుగానే ఆయన ఈ ఏడాది కూడా తన ఆత్మీయులందరికీ ఆహ్వానం అందించారు. సాధారణ ఆహ్వానమైతే పెద్దగా చర్చ ఏమీ ఉండదు. కానీ ఆయన ఇచ్చిన ఆమ్వానం తన చివరి ఘడియలను తానే నిర్ణయించుకుని మరణ దినోత్సవ వేడుకలపేరుతో ఆహ్వానం ఇచ్చారు. గత ఏడాది డిసెంబర్‌లోనూ ఇలాగే తాను మరణ దినోత్సవం జరుపుకున్నారు. 1959లో జన్మించిన తాను 75సంవత్సరాలు జీవించగలడని భావించాడు. ఆ ప్రకారం 2034వ సంవత్సరం తన జీవితంలో చివరి ఏడాదిగా నిర్ణయించుకున్నారు. ఆ ప్రకారం గత ఏడాది అంటే 2022నాటికి ఇంకా 12సంవత్సరాలు ఉందని లెక్కించి 12వ మరణ దిన వేడుకలు జరుపుకున్నారు. ప్రస్తుతం 11వ మరణ దిన వేడుకలకు ఆహ్వానం అందించారు. ఈనెల 14న టిటిడి కళ్యాణ మండపంలో వేడుకలు జరుగనున్నట్లు ప్రకటించారు. వచ్చే ఏడాది 10వ మరణ దిన వేడుకలకు ఆహ్వానిస్తానని కూడా అందులో ఉదహరించారు. ఇలాంటి ఆహ్వానం అరుదుగా ఉంటుంది. దీనికి తాను ఆధ్యాత్మిక చింతనతో ప్రేరణ పొందినట్లు చెబుతున్నారు. ఏ జీవైనా పుట్టిన తర్వాత మరణం తప్పదని, అలాంటిది మనిషి విపరీత కోరికలతో అనేక పొరపాట్లకు పాల్పడుతున్నారని అన్నారు. తాను ఎంత కాలం జీవించగలడో ఎవరైనా అంచనా వేసుకోగలిగితే జీవించి ఉన్న కాలంలో నలుగురికీ ఉపయోగపడే పనులు ఏమి చేయవచ్చో మననం చేసుకుంటారని జీసస్, కృష్ణ, గౌతమ బుద్ధుడు, అల్లా చెప్పిన శాంతి సందేశాలను ఉదహరిస్తున్నారు. జీవించి ఉన్న కాలంలోనే బంధాలు, బాంధవ్యాలు, బాధ్యతలు ఉంటాయనేది అందరూ గుర్తుంచుకునే విధంగా ఆచరణలో చూపాలనే తాను ఈ వేడుకలు జరుపుకుంటున్నట్లు చెబుతున్నారు. ఆయన తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశమైంది.

యుటిఎఫ్ నేతకు నివాళి

ప్రజాశక్తి - చీరాల

నారాయణరావుకు యుటిఎఫ్ ఘన నివాళి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు నాగటి నారాయణ రావు ప్రథమ వర్ధంతి సభ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈరోజు ఉపాధ్యాయుల అనుభవిస్తున్న మెరుగైన పిఆర్సీలు, ఎఎస్ఎస్ మరెన్నో సౌకర్యాలు నాటి నాయకుల కృషి ఫలితమేనని అన్నారు. నారాయణ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. అనంతరం సిపిఎస్ రద్దుచేసి జిపిఎస్ ఆర్డినన్స్ చట్టాన్ని నిలిపివేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. సిఎం తన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ పద్మావతి, జిల్లా సహధ్యక్షులు బి భిక్షాలుబాబు, జిల్లాకార్యదర్శి షేక్ జానీబాషా, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, జిల్లా ఎయిడెడ్ కన్వీనర్ కుర్రా శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కె వీరాంజనేయులు, జి సూరిబాబు, భవనం శ్రీనివాసరెడ్డి, వెలుగొండారెడ్డి, రాజేష్, ఎం శ్రీనివాసులు, నాగమల్లేశ్వరరావు, వీరప్రసాద్, పి శ్రీనివాసరావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, విజయవర్దనరావు పాల్గొన్నారు.

కార్మికుల పట్ల మొండివైఖరి తగదు

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య

ప్రజాశక్తి - చీరాల

సభలో మాట్లాడుతున్న వీరాంజనేయులు

ఏపీ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల 3వ మహాసభ స్థానిక ఎన్జీఓ భవన్‌లో కె వీరాంజనేయులు, ఇండ్ల చెంచయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించారు. మహాసభను ఉద్దేశించి యూనియన్ జిల్లా కార్యదర్శి కొమ్మినేని శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య మాట్లాడారు. గ్రామాన్ని పరిశుభ్ర పరచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికులను ఈ ప్రభుత్వం మనుషులుగా గుర్తించడం లేదని అన్నారు. వారి సమస్యలను పెడచెవిన బెడుతుందన్నారు. పంచాయితీ పారిశుధ్య కార్మికులను చిన్న చూపు చూస్తుందని అన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలను గుర్తించాలని అన్నారు. కనీస వేతనం రు.20వేలు చెల్లించాలని అన్నారు. టెండర్లు రద్దుచేసి పిఎఫ్, ఇఎస్ఐ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా జి సురేష్, ఇండ్ల చెంచయ్యను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కె వీరాంజనేయులు, సహాయ కార్యదర్శిగా కె పోతురాజు, గౌరవ అధ్యక్షులుగా ఎం వసంతరావుతోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు ఎన్ బాబురావు, భాగ్యమ్మ, సునీత, కూరపాటి మేరీ, వేశపోగు శ్రీను, పి వాసు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ ధర్నా

ప్రజాశక్తి - భట్టిప్రోలు

విద్యుత్ సమస్యలపై ధర్నా చేస్తున్న వామపక్షాలు

మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించి రైతులపై భారాన్ని మోపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధపడ్డాయని, తక్షణమే ఈ విధానాన్ని విరమించుకోవాలని సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్) నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని వెల్లటూరు, పెదపులివరు గ్రామాలలో గురువారం ధర్నా, ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. మురుగుడు సత్యనారాయణ, గొట్టుముక్కల బాలాజీ, పి నాగాంజనేయులు, మద్రివాడ వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలను పెంచబోమని చెప్పిన సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో లాలూచీపడి ఇప్పటికే 8విడతలుగా వివిధ రూపాల్లో రూ.25వేల కోట్ల భారాన్ని ప్రజల నెత్తిన వేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నడూ లేని విధంగా వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు బిగించి రైతులను మోసం చేశాయని ఆరోపించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించేవరకు దశలవారీగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య, కె రామస్వామి, చేనేత నాయకులు దీపాల సత్యనారాయణ, శ్రీనివాసరావు, బట్టు నాగమల్లేశ్వరరావు, సీతారామయ్య, జగ్గారపు కోటేశ్వరరావు, బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - చెరుకుపల్లి

విద్యార్థినికి ఎస్ఎంసి ఛైర్మన్ అభినందన

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గుల్లపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని చేవూరి దేవి ఎంపికవడం అభినందనీయమని పాఠశాల కమిటీ ఛైర్మన్ మంచాల విజయ్ కిషోర్ బాబు అన్నారు. ఆమె మరిన్ని విజయాలు సాధించాలని పాఠశాల హెచ్ఎం కోనేటి కవిత కోరారు. విద్యార్థిని చేవూరి దేవి, పిఇటి వెంకటేశ్వరరెడ్డిని అభినందించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

రైతుల కోసమే 'కమిటీ' పనిచేయాలి

ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

ప్రజాశక్తి-దర్శి

మార్కెట్ యార్డు నూతన కమిటీ రైతుల శ్రేయస్సు కోసమే పనిచేయాలని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సూచించారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏఎంసీ చైర్మన్ షేక్ షకీలా బుజ్జి అధ్యక్షతన మొదటి సమావేశం జరిగింది. ఈ సంధ్బంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహనన్‌రెడ్డి రైతుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని, వాటిని రైతులు ఉపయోగించుకునేలా కమిటీ చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పనిముట్లు, యంత్రాలు వంటివి ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడీల ద్వారా అందించాలన్నారు. పండిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దర్శితో పాటు కురిచేడులో కూడా మార్కెట్ యార్డు ఉందని, అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రత్యేక కార్యదర్శి మస్తాన్‌రావు, ఉపాధ్యక్షులు కండే గంగయ్య, మెంబర్లు భవనం మురళీకృష్ణారెడ్డి, శ్రీనివాసరావు, అబ్బు నరసమ్మ, వెంకటనారాయణ, అడుసుమల్లి రాజ్యం, వెంకటేశ్వరరెడ్డి, రోశమ్మ, సుబ్బులు, రసూల్ బాషా, ఏలియా, జెమిమా, దేవరకొండ వెంకటేశ్వర్లు, అధ్యక్షులు చెన్నారెడ్డి, మిల్లర్ బుజ్జి, మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, కుమ్మిత అంజిరెడ్డి, ఏడీఏ బాలాజీనాయక్ పాల్గొన్నారు.

వేలం పాట నిర్వహిస్తున్న డిప్యూటీ కమిషనర్ ఆర్.సుశీల

67 వాహనాలకు వేలంపాట

ప్రజాశక్తి-దర్శి

స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో 67 పాత వాహనాలను డిప్యూటీ ట్రాఫిక్ కమిషనర్ సుశీల వేలం వేయగా మొత్తం 100 మంది పాల్గొన్నారు. రూ.16,49,300కు పాడారు. కార్యక్రమంలో మోటారు వాహనాల అధికారి రవికుమార్, సిబ్బంది, పాటదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెవివి ప్రధాన కార్యదర్శి ఐజక్

సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలి

జెవివి ప్రధాన కార్యదర్శి ఐజక్

ప్రజాశక్తి-కొనకనమిట్ల

జనవిజ్ఞానవేదిక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని మండల జనవిజ్ఞానవేదిక ప్రధాన కార్యదర్శి ఐజక్ అన్నారు. బుధవారం మండలంలోని పొదిలి సిఐటియు కార్యాలయంలో జెవివి విస్తృతస్థాయి సమావేశం జరిగింది. కమిటీలో సాంస్కృతిక సాంకేతిక విభాగం కన్వీనర్లుగా ప్రేమ్‌కుమార్, మహమ్మద్‌అలీ, కె.ఆదాము, మహిళా సమత కన్వీనర్‌గా ఈశ్వరమ్మను ఎన్నుకోవడం జరిగిందన్నారు. నవంబర్‌లో జరిగే చెకుముకి టాలెంట్ పరీక్షల గురించి చర్చించారు. కార్యక్రమంలో జెవివి సలహాదారుడు యలమందారెడ్డి, మండల అధ్యక్షులు పివి.కొండయ్య, కార్యదర్శి శ్రీనివాసచౌదరి, సహాధ్యక్షులు పి.బాలనరసయ్య, మహమ్మద్ అలీ పాల్గొన్నారు.

పిజిటిల సమస్యలు పరిష్కరించండి

- పార్ట్ టైమ్ నుంచి కాంట్రాక్ట్‌లోకి మార్చాలి
- ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి ఉమ్మడి ప్రకాశం పిజిటిల వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో పనిచేస్తున్న పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్(పిజిటి) సమస్యలు పరిష్కరించాలని, పార్ట్ టైమ్ నుంచి కాంట్రాక్ట్‌లోకి మార్చి పెంచిన జీతం ఇవ్వాలని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న పిజిటిలు కోరారు. స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరలో గురువారం జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిని పిజిటిలు కలసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కెజిబివిలలో 336 మంది, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 30 మంది పిజిటిలు తక్కువ వేతనాలకు పనిచేస్తున్నారన్నారు. తాము 2018-19 విద్యా సంవత్సరం నుంచి పనిచేస్తున్నామని, అప్పట్లో పేపర్ నోటిఫికేషన్‌లో ఒప్పంద ప్రాతిపదికన 2 స్థాయిల ఇంగ్లీషు మీడియం, మెరిట్ కం రోస్టర్ విధానంలో జిల్లా స్థాయి కమిటీ నిర్ణయించిన 1:5 విధానంలో డెమో ద్వారా ఎంపికయ్యామన్నారు. అప్పటి సంయుక్త కలెక్టర్ నుంచి ఆర్డర్ కాపీలు పొందామన్నారు. ఆర్డర్ కాపీలో పార్ట్ టైమ్ పిజిసిఆర్‌టి అని ఉండగా, విషయాన్ని ప్రశ్నిస్తే ఈ సంవత్సరం మొదటి సంవత్సరం తరగతులు ఉండటంతో ఆ విధంగా ఇచ్చినట్లు కఅధికారులు చెప్పారన్నారు. వచ్చే సంవత్సరం ఒప్పంద ప్రాతిపదికన మార్చిలో జీతం రెట్టింపు చేస్తామని చెప్పారన్నారు. ఇదే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని తాము ఐదు సంవత్సరాల నుంచి పాఠశాలలోని విద్యార్థుల అభివృద్ధికి రెగ్యులర్ క్లాసులతో

ఎమ్మెల్సీ చంద్రశేఖరరెడ్డికి సమస్యను వివరిస్తున్న పిజిటిలు

పాటు హాలిడే, నైట్ డ్యూటీలు చేసి సిఆర్‌టిలతో సమానంగా కష్టపడి పనిచేస్తున్నామన్నారు. ఈ విషయాన్ని అప్పటి ఎస్‌పిడి దృష్టికి పలుమార్లు తీసుకెళ్ళగా జీతం పెంచుతూ జీవో ఎంఎస్ నెంబర్ 28 2024 మార్చి 15న మెమో నెంబర్ 55ఉత్తర్వులు జారీ చేశారన్నారు. అప్పటికి కాంట్రాక్ట్ పిజిటిలు ఎవరూ చేరలేదన్నారు. పార్ట్ టైమ్ పిజిటిలుగా తాము మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం పిజిటిలకు జీతం పెంపుదలను వర్తింప చేయాల్సిందిగా కోరారు. 2023-24 విద్యా సంవత్సరం నుంచి 6, 7, 8 తరగతుల ఇంగ్లీషు, తెలుగు సబ్జెక్టులు బోధించటానికి పార్ట్ టైమ్ పిజిటిలను నియమించుకున్నారన్నారు. అందరూ టీచింగ్ స్టాఫ్‌తో సమానంగా పని చేస్తున్నామని, తమను పార్ట్ టైమ్ నుంచి కాంట్రాక్ట్‌లోకి మార్చాలని కోరారు. అదేవిధంగా పెంచిన జీతాన్ని ఇప్పించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ పి.చంద్రశేఖర్ రెడ్డి ఈ విషయాలను ఎస్‌పిడితో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం పిజిటిలు పవిత్ర, రజని, హరిత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిలో నిరాహారదీక్ష భగ్నం

ప్రజాశక్తి-అద్దంకి

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఎదురు శ్రీ రామా టాకీస్ స్థలంలో గురువారం ఉదయం టిడిపి అభిమాని జె పంగులూరు మండలం అలవలపాడు గ్రామానికి చెందిన 75 సంవత్సరాల మహిళ పరిటాల ధనలక్ష్మికి మద్దతుగా ఆమెతో నాగినేని రామకృష్ణ, పిన్నంటి గోపి ఆమరణ నిరాహార దీక్షను చేపట్టారు. వయస్సు రీత్యా వృద్ధురాలు ధనలక్ష్మి ఆరోగ్య పరిస్థితి విషమించకుండా ముందస్తు చర్యలలో భాగంగా సిఐ బి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఎస్ఐలు అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు గురువారం సాయంత్రం ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేస్తూ దీక్షలో పాల్గొన్న రామకృష్ణ, గోపిలను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వృద్ధ మహిళను అదుపులోకి తీసుకొని వైద్య పరీక్షలు నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిపై కేసులు నమోదు చేశారు.

గుండెపోటుతో హెచ్‌ఎం మృతి

ప్రజాశక్తి-పిసిపల్లి

గుంటుపల్లి హైస్కూలు హెచ్‌ఎం ఎల్.శ్రీనివాసరావు బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన పిసి.పల్లి మండలంలో విధులు నిర్వహిస్తూ కందుకూరులో నివాసం ఉంటున్నారు. బుధవారం రాత్రి గుండె పోటు రావడంతో వైద్యం కోసం ఒంగోలుకు వెళుతున్న సమయంలో మార్గమధ్యలో చనిపోయారు. ఇతనికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. యుటిఎఫ్ జిల్లా నాయకులు పోతులూరయ్య, యుటిఎఫ్ నాయకులు ఆర్.వేణు, కురుమేటి సత్యనారాయణ, గుంటుపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు జి.నరసింహరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పిసిపల్లి ఎంఇఓ-2 ఆర్.శ్రీనివాసులు, యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.యేసుబాబు, సిహెచ్.రమేష్, ఎస్‌కెపిఎం.గౌస్ తదితరులు సంతాపం తెలిపారు.

సమస్యలపై గళమెత్తిన ప్రజాప్రతినిధులు

- తాగునీటి సమస్యలు పరిష్కరించాలి - అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రుల ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో నెలకొన్న సమస్యలపై ప్రజా ప్రతినిధులు గళమెత్తారు. స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జడ్పీ సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, జడ్పీటిసిలు ఎంపిపిలు జిల్లాలో తాగునీటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతులు నిర్మించాలని, నిర్మాణాలు పూర్తి చేసుకున్న పాఠశాలలను ప్రారంభించాలని కోరారు.

జడ్పీ సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు

సిపిడబ్ల్యు స్కీమ్‌ల నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సభ్యులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మంత్రులు మేరుగు నాగార్జున ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు.

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు

రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు. తీసుకొచ్చిందని ఎమ్మెల్సీ పి.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.. నాడు- నేడు పాఠశాలల రూపు రేఖలు మారాయని, విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజురీయంబర్స్‌మెంట్, మధ్యాహ్న భోజన పథకం, అమ్మ ఒడి పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. విదేశీ విద్యలో రాణించేందుకు ప్రభుత్వం చేపట్టిన టోఫెల్ శిక్షణను జిల్లాలో సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు.. బైజూస్ కంటెంట్‌కు సంబంధించి ట్యాబ్ల మరమ్మతులను ప్రభుత్వం సచివాలయంలోని డిజటల్ అసిస్టెంట్లకు అప్పగించిందని, వారితో రిపేర్లు చేయించి అన్ని ట్యాబ్లు వాడుకలోకి వచ్చేలా చూడాలన్నారు. ప్రతి పాఠశాలకు ఐఎంపి ప్యానెల్ బోర్డులు, స్మార్ట్ టి.వి.లు అందించారని, అని కూడా పూర్తి స్థాయిలో వాడుకలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిఇఒను కోరారు.

సిపిడబ్ల్యు పథకాలకు నిధులివ్వాలి

పిపిడబ్ల్యు పథకాల నిర్వహణకు జడ్పీ నిధులు సరిపోవటం లేదని, కలెక్టర్ ప్రత్యేక నిధులు కేటాయించాలని వెలిగండ్ల జడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డి కోరారు. ఈ విషయమై కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ చొరవ తీసుకోవాలని కోరారు.

హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించాలి

దొనకొండలోని బిసి వెల్ఫేర్ హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించాలని దొనకొండ ఎంపిపి కోరారు. హాస్టల్‌లో 80 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రహరీగోడ ఇతర వసతులు కల్పించాలన్నారు. నిర్మాణంపూర్తయిన హైస్కూల్‌ను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. మంత్రులు స్పందిస్తూ నిర్మాణం పూర్తయిన హైస్కూళ్ళను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖాధికారులను ఆదేశించారు.

చెరువులను పూర్తి స్థాయిలో నింపాలి

రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని తాగునీటి చెరువులను పూర్తి స్థాయిలో నింపాలని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి తెలిపారు. జిల్లాకు వస్తున్న సాగర్ జలాలు వృథా కాకుండా అధికారులు ప్రణాళిక రూపొందించుకొని సమన్వయంతో పనిచేయాలన్నారు. 10 రోజుల కాలంలో వ్యవసాయ మోటార్లు బిగించి నీటిని తోడి చెరువులు నింపాలని సూచించారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ పరిధిలోని 34 ఎత్తిపోతల పథకాల ద్వారా దిగువ ప్రాంతంలోని ప్రజలకు మంచినీటిని అందించాలన్నారు. అధికారులు గణాంకాలు చెప్పి తప్పించుకోకుండా ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనిచేయాలన్నారు.

ఆర్ఓ ప్లాంట్లు పనిచేసేలా చర్యలు

పాఠశాలలకు కేటాయించిన ఆర్.ఓ. ప్లాంట్లు పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కోరారు..

ఏసిఆర్‌లు నిర్మించకపోవటంపై ఆగ్రహం

రాచర్ల, బేస్తవారపేట మండలాలలోని పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మించకపోవటంపై గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగేళ్ళు నుంచి కోరుతున్నా విద్యా శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించటం, తనను అవమానించటం సరైన పద్ధతి కాదన్నారు. రాచర్ల, బేస్తవారిపేట మండలాలలోని పాఠశాలలకు అదనపు తరగతి గదుల (ఏ.సి.ఆర్) ను త్వరగా కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై మంత్రి సురేష్ స్పందిస్తూ ఏ.పి.ఆర్. లు మంజూరైనా పనులు ప్రారంభించని పాఠశాలల నుంచి వీటికి బదలాయించాలని డిఈఒను ఆదేశించారు. పనులు పూర్తయిన పాఠశాలలను శాసనసభ్యులతో మాట్లాడి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని విద్యాశాఖాధికారులను ఆదేశించారు.

ప్రజారోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ రఘుపతి

ప్రజాశక్తి - బాపట్ల

పిట్టలవానిపాలెం మండలం అల్లూరులో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంఎల్ఎ కోన రఘుపతి మాట్లాడారు. ప్రజల ఆరోగ్యం కోసం సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు ఉయ్యూరు లీలాశ్రీనివాసరెడ్డి, సర్పంచులు గంగరాజు, అనూష, పార్టీ నాయకులు వేదేంద్రరాజు పాల్గొన్నారు.

బాపట్ల రూరల్ : ప్రజల ఇళ్ల ముంగిలికే వైద్య సేవలను తెచ్చిన ఘనత సిఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని ఎంఎల్ఎ కొన రఘుపతి అన్నారు. మండలంలోని నందిరాజుతోట గ్రామంలో జగనన్న అరోగ్య సురక్ష వైద్యశిభిరంలో ఆయన గురువారం పాల్గొన్నారు.

కర్లపాలెం : ప్రతి వ్యక్తిని ఆరోగ్యంగా ఉంచాలనే లక్ష్యంతో సిఎం జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎంఎల్ఎ కోన రఘుపతి అన్నారు. మండలంలోని దుండివారిపాలెంలో గురువారం ఏర్పాటు చేసిన వైద్యశిభిరంలో సర్పంచి పులుగు గోవిందమ్మ, జడ్పిటిసి వేణుగోపాల్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ సీతారామరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ఏడుకొం డలు, జిల్లా కార్యదర్శి మందపాటి పరమానంద కుమార్, పులుగు లక్ష్మారెడ్డి, శివారెడ్డి, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మండలంలోని ఐలవరం 2వ సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు ప్రారంభించారు. ఎంపిపి డివి లలిత కుమారి, జడ్పిటిసిటీ ఉదయభాస్కరి శిబిరాన్ని పర్యవేక్షించారు. డాక్టర్ సిహెచ్ రామలక్ష్మి, శ్రీనివాసరావు, వివిధ స్పెషలిస్టులచే వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కె పిచ్చయ్యశాస్త్రి, ఉప సర్పంచ్ కర్ర జయశ్రీ, నాయకులు మాచర్ల హేమ సుందర్ రావు, జొన్నాదుల శరత్, మాచర్ల తులసిరంగారావు, బాలాజీ, మల్లేశ్వరరావు, గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు, తాహశీల్దారు ధూళిపూడి వెంకటేశ్వ రరావు, ఎంపిడిఓ గుమ్మ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సంతమాగులూరు : పేదలకు రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన వైద్యాన్ని అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉద్దేశమని శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్, వైసీపీ కన్వీనర్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. మండలంలోని పాత మాగులూరు సచివాలయ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ప్రారంభించారు. మందుల కిట్స్‌లను అందజేశారు. ఎంపిపి ఎనుబర్ల ఎలమంద అధ్యక్షతన జరిగిన సభలో చైతన్య మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, వైసీపీ మండల కన్వీనర్ చింతా రామారావు, మాజీ ఎఎంసి చైర్మన్ బొల్లినేని రామకృష్ణ, బండి వెంకటరెడ్డి, విప్పల ముసలారెడ్డి, జిర్రా విజయబాబు, జిర్రా ప్రసాద్ పాల్గొన్నారు.

వేటపాలెం : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరంలో వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు మాట్లాడారు. మండలంలోని పుల్లరిపాలెం సచివాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరంలో మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి మండలం అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, నంగు ప్రభాకరరెడ్డి, కొండలు, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణరెడ్డి, పిట్టు హనుమంతరెడ్డి, రాఘవ పాల్గొన్నారు.

రేపల్లె : మండలంలోని కారుమూరులో ఏర్పాటు చేసిన

బిపి పరీక్ష చేయించుకుంటున్న కరణం వెంకటేష్

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాన్ని తహశీల్దారు శ్రీచరణ్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డి మల్లికార్జున రావు, సత్యవాణి పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : మండలంలోని భీమవవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 226మందికి గురువారం వైద్య సేవలు అందించారు. శిబిరాన్ని సర్పంచ్ చెన్నుపాటి రాజ్యలక్ష్మి ప్రారంభించారు. శిబిరంలో మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్‌బాబు, ఎంపిడిఓ రాజ్యలక్ష్మి, ఇఓఆర్‌డి ఎ శ్రీనివాసరావు, వైద్యులు ఎం ఎమీమ, విజన్, సిద్ధార్థ, ఎస్ సుధాకర్ పాల్గొన్నారు.

చిన్నగంజాం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్

ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న కృష్ణచైతన్య

ప్రాంగణంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె పరివేక్షించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కె స్వరూపరాణి, తహశీల్దారు పి పార్వతి, ఈఓఆర్డి ఎన్‌విజికె మూర్తి, ఎంఈఓ-2 కోటేశ్వరరావు, సర్పంచి రాయని ఆత్మరావు, పీహెచ్‌సి డాక్టర్ విజయ భాస్కర్, సాయిచరణ్, పంచాయతీ కార్యదర్శి మస్తాన్‌రావు పాల్గొన్నారు.

కొల్లూరు : మండలంలోని జవ్వలపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. మొత్తం 571మంది పరీక్షలు చేయించు కోగా అందరికీ ఉచితంగా మందులు అందజేశారు. ఎంపిడిఓ ఐ సత్యనారాయణ, ఈఓపిఆర్డి సిహెచ్ రవిబాబు, సర్పంచ్ కంచర్ల భూపతి కిషోర్ పాల్గొన్నారు.

అద్దంకి : గ్రామీణ ప్రాంతాల్లోని పేదల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకమే జగనన్న ఆరోగ్య సురక్ష అని శాఫ్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. మండలంలోని నాగులపాడు గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరంలో ఆయన పాల్గొన్నారు. సిఎం వైఎస్ జగన్ రూపొందించిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి పేదవానికి ఆరోగ్యరక్షణగా ఉంటుందని అన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని సూచించారు.

కారంచేడు : స్థానిక పంచాయతీలోని 2వ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. వైద్యశిభిరానికి హాజరైన ప్రజలకు వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి కారంచేడు ఎంపిడిఓ డి విజయలక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ కెవి రామారావు, ఎంపిటిసి యార్లగడ్డ సుబ్బారావు, డిప్యూటీ తాహశీల్దారు సుశీల, మెడికల్ ఆఫీసర్ జెస్సీ రాణి, ఎంసిఓ పెద్ది వంశీ, ఈఓఆర్డి ఆర్ రమేష్ బాబు, పంచాయతీ సెక్రటరీ కె అంజయ్య , ఎపిఒ ప్రదీప్, ఎపిఎం మధుసూదన్, స్పెషలిస్ట్ డాక్టర్లు జెస్సీ రాణి, సురేష్ బాబు, శాంతి వైష్ణవి, సాయి కిషోర్, నితిన్ సాయి పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న కరణం వెంకటేష్

ప్రతి ఇంటికీ సంక్షేమం : కరణం

ప్రజాశక్తి - వేటపాలెం

ప్రజా సమస్యలు తెలుసుకుని తక్షణం పరిష్కరించేందుకే గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ అన్నారు. ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరారు. మండలంలోని పందిళ్లపల్లిలో గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైసిపి మండలం అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, సర్పంచ్ కందేటి రమణ, ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, ఆర్‌బికె చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, చీరాల ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణరెడ్డి, రొండా భరత్, ఆవుల అశోక్, రాఘవ, పృధ్వీ చంద్ర మోహన్, చెరుకూరి బల్నాయడు, పిట్టు హనుమంతురెడ్డి, గుత్తి మలయ్య, సజ్జ చంద్రశేఖర్, లేళ్ల శ్రీధర్, కట్టా జార్జ్ స్యామేల్, కర్ణ లక్షరావు, పిన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, దంతం మంతు, అందే కృష్ణ, కంచి సాంబిరెడ్డి, యారసు శ్యామ్, నంగు రామిరెడ్డి, మదుల్లూరి సీత మహాలక్ష్మి, వేటగిరి సంజీవరావు, కట్టా గంగయ్య, కజ్జి, కేబుల్ కృష్ణ, పులి హరికృష్ణ, బండారు జ్వాల, వాసిమల్ల బ్రదర్స్, ఎపిఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వాలంటీరును సన్మానిస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి కృష్ణచైతన్య

ఉత్తమ వాలంటీర్లకు ఘన సన్మానం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని పాత మాగులూరు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో అంకిత భావంతో పనిచేసి సచివాలయాన్ని మండలంలో ప్రథమ స్థానంలో నిలిపినందుకు అందించిన ఉత్తమ సేవలకు కృష్ణచైతన్య చేతుల మీదుగా సత్కారం అందుకున్నారు. వాలంటీర్ సంగన లక్ష్మీ కుమారి, సచి వాలయ డిజిటల్ అసిస్టెంట్ శేఖర్ బాబు, సంక్షేమ సహా యకులు కాసింసైదా, ఆరోగ్య కార్యకర్త సానికొమ్ము సీతా మహాలక్ష్మిని దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి వై ఎలమంద, జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, వైసీపీ మండల కన్వీనర్ చింతా రామారావు, పంచాయతీ కార్యదర్శి పూర్ణ, ఉపసర్పంచి జిర్రా విజయబాబు, బండి కోటిరెడ్డి, బి కృష్ణారెడ్డి, వెంకట్రావు, బొల్లినేని రామకృష్ణ, జిర్రాప్రసాద్ పాల్గొన్నారు.

శిక్షలో మాట్లాడుతున్న డిపిఎం వీరగాని వాణిశ్రీ

సామర్థ్యం పెంపుపై శిక్షణ

ప్రజాశక్తి - వేటపాలెం

సిబ్బంది పనిలో మెలకువలను మెరుగుపర్చుకోవాలని డిపిఎం వీరగాని వాణిశ్రీ అన్నారు. మండలంలోని దేశాయి పేట ఆర్‌బికె-4లో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో చీరాల, పర్చురు ఎడిఎ డివిజన్‌లలోని వేటపాలెం, యద్దన పూడి మండలాలకు సంబంధించిన ఎఆర్‌సిఎంకి శిక్షణా తరగతులు నిర్వహించారు. కెపాసిటీ బ్లైడింగ్ వ్యవసాయం లో వాడే కషాయాల తయారీపై శిక్షణ ఇచ్చారు. ఆర్బికె వద్ద బ్రహ్మాస్త్రం, వేపగింజల కషాయం, దశపలను తయారు చేసే విధానం చూపించారు. కార్యక్రమంలో కాశీ విశ్వనాథ్, డిఎల్‌ఎంపి మోషన్ , డిపిఎంయు నుండి ఎన్‌ఎఫ్‌ఏలు, చీరాల, పర్చురు డివిజన్ ఎంటీలు, వేడిపాలెం, యద్దనపూడి మండలాల ఏపిఓ ఎన్‌ఎఫ్ క్యాడర్ పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజశక్తి - చీరాల

టిడిపి కరపత్రాలు పంపిణీ

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా, భవిష్యత్ గ్యారం టీ పథకాలను వివరిస్తూ గురువారం కొత్తపేటలో మధుబాబు అధ్యక్షతన యువ నాయకులు ఎం గౌరీ అమ ర్నాథ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మద్దతు కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడ్డగడ్డ రామయ్య, తేలప్రోలు నాగేశ్వరావు, మామిడిపాక హరిప్రసాదరావు, ఉసురుపాటి సురేష్, కౌతరపు జనార్దన్ రావు, అంగిరేకుల వెంకటేశ్వర్లు, గజవల్లి శ్రీనివాసరావు, నరాల తిరుపతి రాయుడు, కొప్పర్తి రంగయ్య, చుండూరు రామసుబ్బారావు, కోసూరు శ్రీను, గంజి పురుషోత్తం, కుంచాల రామాంజనేయులు, గరికిన చిన్న, అమర్, ఊస హరిబాబు, రావూరి శేషగిరి, గోసాల శ్రీను, వంగపాటి నరసింహారావు, బుర్ల రోశయ్య, షేక్ రజాక్, షేక్ ధరీషా, పొట్టేటి రాజేశ్వరి పాల్గొన్నారు.

క్రీడల్లో విద్యార్థులు రాణించాలి

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు కోరారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయిలో సంతనూతలపాడు జడ్పీ పాఠశాలలో జరిగిన అండర్ 14, 17 బాల, బాలికల పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎం సోమేశ్ చింత శామ్యూల్, పారా రాజేష్, కొవ్వూరి నూకరాజు, ఎ మహేష్, దిక్కి రత్నదీపిక, సంజుల ఎర్రంశెట్టి, చింతా మేరీ కీర్తన ను, ఉత్తమ శిక్షణ ఇచ్చిన పిఇటి నాశన రవీంద్రబాబును, పాఠశాల హెచ్‌ఎం పి రాధారాణి, ఉపాధ్యాయులను అభినందించారు.

క్రీడా పరికరాల బహూకరణ

ప్రజాశక్తి - అద్దంకి

నూతన క్రీడా పరికరాలు బహుకరణ

దండీలు తీయడానికి అవసర మైన జింక్ బార్స్, వాలీబాల్, ఖో-ఖో, లాంగ్ జంప్ ఆటలకు కావలసిన జింక్ స్థంభాలను, 10వ తరగతి విద్యార్థులకు అట్లాసు పుస్తకాలను కాకానిపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలకు పుట్టంరాజు బుల్లయ్య, రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ తరపున పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి గురువారం అందచేశారు. రూ.6వేల విలువైన వరల్డ్ అట్లాస్‌లను, రూ.4వేల విలువైన క్రీడాస్థంభాలను అందజేశారు. విశ్రాంత పిఇటి నర్రా గోపాల్ రూ.2వేల విలువైన వాలీబాల్ బంతులు బహూకరించినట్లు హెచ్‌ఎం గురవయ్య తెలిపారు. వ్యాయామ విద్య ద్వారా విద్యార్థులలో శారీరక వికాసం జరుగుతుందని అన్నారు. నాయకత్వ లక్షణాలు చిన్ననాటి నుండే అలవడుతాయని ఎంఇఒ-2 బి సుధాకరరావు అన్నారు. విష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో అండర్ 14, అండర్ 17 బాల బాలికల సైకిల్ పోటీలు నిర్వహించారు. పోటీలకు వివిధ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కాలేజీల నుండి 70మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయి టీంకు ఎంపిక చేశారు. ఎంపిక కాబడిన విద్యార్థులు త్వరలో బాపట్లలో జరిగే రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలలో ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సెలక్షన్ టెక్నికల్ కమిటీ మెంబర్లుగా ఫిజికల్ డైరక్టర్లు సుదర్శన్ రాజు, కె సుబ్బారావు, కోటేశ్వరరావు, సురేష్, వాసుబాబు, శారద, రవి వ్యవహరించారు.

బదిలీల కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి - పర్చూరు

హనుమంతరావు

పరస్పర బదిలీలు, స్పౌజ్ లేని ఉపాధ్యాయులు ఎన్నో సంవత్సరాలుగా అంతర జిల్లా బదిలీల కోసం ఎదురు చూస్తున్నారని హిందీ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు హను మంతరావు తెలిపారు. తల్లి తండ్రులు ఒకచోట, ఉద్యోగి మరొక చోట ఉండి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

జాతీయ కబడ్డీకి ఎంపిక

ప్రజాశక్తి - పర్చూరు

క్రీడాకారుడు చైతన్య

మండలంలోని చెరుకూరు పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న జె చైతన్య జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. సెప్టెంబర్ 9న విజయ వాడ ఇందిరాగాంధీ స్టేడియంలో రాష్ట్ర స్థాయి బడ్డీ టీం ఎంపికలు నిర్వహించారు. అక్టోబర్ 16నుంచి 21వరకు ఢిల్లీలో జరగనున్న కబడ్డీ పోటీలలో చైతన్య ఆడనున్నాడు.

ప్రజాశక్తి
7
శుక్రవారం 13 అక్టోబర్ 2023

అణచివేతతో ప్రజాచైతన్యాన్ని ఆపలేరు : గొట్టిపాటి

- పంగులూరులో భారీ ర్యాలీ
- సైకిల్ యాత్రలో ఎంఎల్ఎ గొట్టిపాటి
- పెద్ద ఎత్తున కదిలిన టిడిపి కార్యకర్తలు

సైకిల్ యాత్రలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - పంగులూరు

అధికార మదంతో ప్రజల్లో ఉన్న చైతన్యాన్ని ఎవరు ఆపలేరని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఆపాలనుకోవడం అవివేకమే అవుతుందని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలోని అలవలపాడు నుండి చందలూరు వరకు భారీ సైకిల్ యాత్ర గురువారం నిర్వహించారు. అలవలపాడు, చందలూరు గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్కిల్ డెవలప్మెంట్ కేసుతో చంద్రబాబుకి ఎలాంటి సంబంధం లేకపోయినా అక్రమంగా కేసులు బనాయించి నిర్బంధం చారని ఆరోపించారు. చంద్రబాబును అరెస్టు చేసిన తీరు జగన్ కక్షసాధింపుకు నిదర్శనమని అన్నారు. అక్రమ అరెస్టుకు నిరసనగా గ్రామస్థాయిలో కార్యకర్తలు నిరసన చేపడుతుంటే ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టి అణిచి వేయాలని చూస్తుందని అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు అనునిత్యం కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు మొదట రూ.3వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పి తరువాత రూ.30కోట్ల అంటూ చివరికి రూ.27కోట్ల అంటూ కూడా ఆధారాలు చూపలేక పోతున్నారని అన్నారు. చంద్రబాబు అవినీతి చేయలేదు కాబట్టే సిఐడి అధికారులు ఎలాంటి ఆధారాలు చూపలేక పోతున్నారని అన్నారు. న్యాయస్థానాలను, వ్యవస్థలను తప్పుదో పట్టిస్తూ చంద్రబాబును జైలు నిర్బంధంలో ఉంచారని అన్నారు. 14ఏళ్ల ముఖ్యమంత్రిగా చేసిన ఆయనను రాజమండ్రి సెంట్రల్ జైల్లో కనీస వసతులు కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. జైలులో చంద్రబాబును ఇబ్బందిపెడుతున్న తీరు చూస్తుంటే జగన్మోహన్‌రెడ్డి ఎలాంటి సైకోనో అర్థం చేసుకోవచ్చని అన్నారు. సైకో పాలనకు చమర గీతం పాడే రోజు అతి దగ్గరలోనే ఉందని అన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు అవసరం పట్ల ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కోరారు. సుమారు 10కిలోమీటర్ల దూరం సాగిన సైకిల్ యాత్రలో ఎమ్మెల్యే రవికుమార్ స్వయంగా సైకిల్ తొక్కుతూ కార్యకర్తలను ఉత్సాహపర్చారు. కార్యక్రమంలో పంగులూరు మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్, మాజీ జెడ్పిటిసి కరి సుబ్బారావు, టిడిపి మాజీ అధ్యక్షులు చింతల సహదేవుడు, కుక్కపల్లి ఏడుకొండలు, బెల్లంకొండ దశరథ, మురకొండ సుబ్బారావు, కోమటి ప్రసాద్, మీరావలి, జగన్ మోహనరావు, చందలూరు సర్పంచి కృష్ణయ్య, ఎంపిటిసి వాసవి, టిడిపి గ్రామ అధ్యక్షులు పెంట్యాల నాగభూషణం, ఈశ్వరమ్మ, ఉన్నం రవి, జాగర్లమూడి పూర్ణచంద్రరావు, బొప్పూడి నాగేశ్వరరావు, అల్లనేని స్వాములు, ఇంటూరి రామకృష్ణ, గొట్టిపాటి కాజా స్వామి, గొట్టిపాటి వెంకటరావు, నార్ని సుబ్బారావు, ఆదిరెడ్డి, కేశినేని మల్లేశ్వరరావు, తెలగతోటి రాధాకృష్ణ, మాజీ సర్పంచి అమర్లపూడి ఏసోబు, జాగర్లమూడి కోటేశ్వరరావు, ఎల్లాల నాగిరెడ్డి, ఎల్లాల నర్సారెడ్డి పాల్గొన్నారు.

ఎండుతున్న పంట పొలాలు

ఎండిన పొలాన్ని పరిశీలిస్తున్న నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

పంట పొలాలకు సాగునీరు అందించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమవడంతో వరి పొలాలు క్షామంతో ఎండిపోయాయని టిడిపి ఇన్‌చార్జి వేగేసిన నరేంద్ర వర్మ ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని మురుకొండపాడు గ్రామంలోని పంట పొలాలను ఆయన గురువారం పరిశీలించారు. దేశానికే వెన్నెముక లాంటి రైతులు వైసిపి ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోందని అన్నారు. సకాలంలో సాగు నీరందక పంట పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. రూ.వేలాది పెట్టుబడి పెట్టిన రైతులు సాగునీరు అందకపోవడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యే శరణ్యమని ఆవేదన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికే వరి నాట్లు వేసిన పంట పొలాలకు నీరు అందక ఎండిపోతున్న పరిస్థితి అన్నదాతల్లో కలవరపెడుతుందని అన్నారు. సాగునీరందని వరి పొలాల్లో కలుపు పెరిగిపోవడంతో అదనపు ఖర్చు భరించాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో పట్టి సీమ ద్వారా రైతులకు పుష్కలంగా సాగునీ రందించామని గుర్తు చేశారు. ఇరిగేషన్ శాఖ, ఎంఎల్ఎలు ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడి సమస్య తీవ్రతను గుర్తించాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని సాగునీటి కాలువలకు పూర్తిస్థాయిలో సాగునీరు విడుదల చేయాలన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడాలని కోరారు.

టిడిపి ఆధ్వర్యంలో రిలే దీక్షలు

చంద్రబాబు కోసం దీక్షలో 75ఏళ్ల వృద్ధురాలు

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదుట టిడిపి ఆమరణ నిరాహార దీక్షలో 75ఏళ్ల వృద్ధురాలు పరిటాల ధనలక్ష్మి దీక్షకు కూర్చున్నారు. ఆమెతో పాటు నాగినేని రామకృష్ణ, పిన్నింటి గోపికృష్ణ కూడా ఆమరణ నిరాహార దీక్షలో కూర్చున్నారు. వీరికి కుందారపు రామారావు, మాగులూరి తిరుపతమ్మ, కంప రజిని దీక్ష కండువాలు మెడలో వేసి దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నమనేని వెంకట్రావు మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి 34రోజులైనా సిఐడి అధికారులు కాలయాపన చేస్తున్నారని అన్నారు. గత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో చెన్నై నుండి 8వ తరగతి చదివిన మహిళ ఆంధ్రాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటేసిందంటే రాష్ట్ర అరాచక పాలన ఏంటో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఓటర్ల జాబితా పరిశీలన చేసుకునే వీలులేకుండా ప్రతిపక్ష సభ్యులను, నేతలను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంధిరెడ్డి శ్రీనివాసరావు, మాగులూరి గోపికృష్ణ, గోగులమూడి రాజశేఖర్, భోజనపల్లి సత్యనారాయణ, కంప రజిని, పరిటాల పవన్ కుమార్, కాసా పుల్లయ్య, చింతల సహదేవుడు, కుక్కపల్లి ఏడుకొండలు, అంజమ్మ పాల్గొన్నారు.

కల్వర్టు పనులలో పారిశుధ్య కార్మికులు

సిమెంటు పనులు చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అరకొర వేతనంతో పనిచేసే పంచాయతీ పారిశుధ్య కార్మికులతో గ్రామంలో అవసరమైన కల్వర్టు నిర్మాణ పనులకు వినియోగించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. భట్టిప్రోలు పంచాయతీలో పాలకవర్గం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి పనిని చేపట్టకపోగా ఇటీవలే గ్రామంలో కల్వర్టు నిర్మాణ పనులు, సిసి రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. సిసి రోడ్ల నిర్మాణ పనులు వార్డు సభ్యులే చేపడుతున్నారు. కల్వర్టు నిర్మాణం పనులు మాత్రం పంచాయతీ కార్యదర్శి స్వయంగా చేస్తున్నారు. ఒక దశలో కార్యదర్శి కాంట్రాక్టర్ అవతారం ఎత్తినట్టుగా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో అవసరమైన కల్వర్టు పనులు చేపట్టడానికి రూ రూ.1.50లక్షల వరకు నిధులు వెచ్చించారు. ఎం బుక్ రికార్డు ప్రకారం ఆయా ప్రాంతాల్లో చేపట్టే పనులకు ఖర్చు చేయాల్సి ఉంది. ఈ నిధులతో అవసరమైన ప్రాంతంలో తూముల ఏర్పాటు చేసి దానిపై కంకర, సిమెంటు కలిపి కాంక్రీట్ పనులు చేపట్టాల్సి ఉంది. తాపీ మేస్త్రీలు, కూలీలతో చేపట్టాల్సిన పనిని కూలీల ఖర్చు తగ్గించుకునేందుకు సాక్షాత్తు పంచాయతీ పారిశుధ్య కార్మికులనే వినియోగించడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల చేత ఇలాంటి పనులు చేపట్టడం వలన వీరికి అదనంగా ఇచ్చే కూలి ఏమి లేదు. వీరికిచ్చే రూ.10వేల వేతనంలోనే ఇలాంటి పనులు చేపట్టడంతో కార్మికులు తీవ్ర వేదనకు గురవుతున్నారు. అదేమని అడిగితే కార్మికులను అధికారులు బెదిరిస్తున్నారని చెబుతున్నారు. పంచాయతీ కార్మికులతో చేపట్టిన ఈ పనులకు బయట కూలీలతో చేసినట్లుగా రికార్డు కూడా నమోదైనట్లు వినిపిస్తోంది. ఈ విషయంపై కార్యదర్శి కోట శ్రీనివాసరావు మాట్లాడుతూ కల్వర్టు నిర్మాణ పనులకు బయట కూలీలు దొరకకపోవడం వలన పారిశుధ్య కార్మికులతోనే చేపట్టాల్సి వచ్చిందని చెప్పటం గమనార్హం. ఇప్పటికే గ్రామంలో సుమారు 10 కల్వర్టు నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ పనులన్నీ పారిశుధ్య కార్మికులతోనే చేసినట్లుగా చెప్పటం విశేషం.

మాదిగల విశ్వరూప పాదయాత్ర

కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎంఆర్‌పిఎస్ నేతలు

ప్రజాశక్తి - బాపట్ల

మాదిగల విశ్వరూప మహా పాదయాత్రను విజయవంతం చేసేందుకు అన్ని మాదిగపల్లెలు కదలి రావాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముమ్మిడి చిన్న సుబ్బారావు కోరారు. కలెక్టరేట్ మార్గంలో కాసా భవన సముదాయంలో గురువారం జరిగిన ఎంఆర్‌పిఎస్, మహాజన సోషల్ పార్టీ ఆధ్వర్యంలో మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర సంఘీభావ సదస్సులో చిన్న సుబ్బారావు మాట్లాడారు. మాదిగల చిరకాల వాంఛ ఎస్సీ వర్గీకరణకు రానున్న శీతాకాల సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని కోరారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఇతర అనుబంధ సంఘాలు ప్రతి గ్రామంలో సంఘీభావ పాదయాత్రలు నిర్వహించాలని అన్నారు. చట్టసభల్లో చర్చ జరిగే విధంగా ప్రజాఉద్యమం నిర్వహించాలని అన్నారు. గతంలో ఉద్యమాలు చేసిన సందర్భంలో నేతలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. ఉషా మెహ్రా కమిటి సిఫార్సులు అమలు చేయాలన్నారు. ఎస్సి వర్గీకరణకు చట్టబద్ధత వచ్చే వరకు ఉద్యమం చేయాల్సి ఉందని అన్నారు. మాదిగలు ఐక్యంగా ఉద్యమాల్లో కలిసి రావాలని అన్నారు. మహాజన సోషల్ పార్టీ జిల్లా కన్వీనర్ బుడంగుంట్ల లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ ప్రతి ఇంటికి మహా పాదయాత్ర లక్ష్యాలను తెలిపే విధంగా గడప గడపకు కరపత్రాల పంపిణీ చేయాలని అన్నారు. మహాపాదయాత్ర కరపత్రాలు ఆవిష్కరించారు. సదస్సులో పట్టణ కన్వీనర్ తాళ్ళూరి రాజేష్, జిల్లా కోకన్వీనర్ దుడ్డు వందనం, వేణు, బుజ్జి, దాసు, సత్యానారాయణ, రమేష్, భాస్కర్, కిషోర్, ఆంటోనీ, తేళ్ల శ్రీనివాసరావు, రాకేష్, మున్నా, అభిరామ్, యేసు బాబు, యేసుపాదం పాల్గొన్నారు.

అమృత మహోత్సవ్ కలశ యాత్ర

అమృత మహోత్సవ్ కలశ యాత్ర

ప్రజాశక్తి - కారంచేడు

ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గత నెలలో వివిధ పంచాయతీలలో నా భూమి నా దేశం, నేలతల్లికి నమస్కారం కార్యక్రమంలో సేకరించిన వివిధ గ్రామాల మట్టి నింపిన కలశాలతో అమృత కలశ యాత్ర గురువారం అధికారులు నిర్వహించారు. మండలంలో ఆగస్టు నెలలో అన్ని గ్రామ పంచాయతీల నుండి మట్టి సేకరించారు. ఆ మట్టితో అమృత కలశ యాత్ర చేశారు. ఈ మట్టిని ఈనెల 27, 28తేదీల్లో ప్రధాన మంత్రి ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమానికి పంపించనున్నట్లు ఎంపిడిఒ విజయలక్ష్మి తెలిపారు. యాత్ర సందర్భంగా గురువారం మానవహారంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కెవి రామారావు, డిప్యూటీ తహశీల్దారు ఆర్ సుశీలదేవి, ఈఓఆర్డి ఆర్ రమేష్ బాబు, ఎపిఎం మధుసూదన్, ఎపిఒ, పంచాయతీ, ఉపాధి హామీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


प्रधान मंत्री
Prime Minister

ప్రధాని నుండి హెచ్‌ఎంకు వచ్చిన అభినందన లేఖ

హెచ్‌ఎంకు ప్రధాని అభినందన లేఖ

ప్రజాశక్తి - పంగులూరు

పరీక్ష పే చర్చ ఆన్లైన్ కార్యక్రమంలో మంచి సూచనలు, సలహాలు చేసినందుకు మండలంలోని కొండ మంజులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మ్యడిశెట్టి అనితకు భారత ప్రధాని నరేంద్ర మోడీ నుండి అభినందనలేఖ అందినది. ఆరు నెలల క్రితం మండలంలోని బూదవాడ గ్రామంలో ప్రధానోపాధ్యాయురాలుగా అనిత పనిచేశారు. ఆ సమయంలో అనేక ఆన్లైన్ కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయులు అనేవారు వారికి కలలు కనడం నేర్పి, ఆ కలలను బలమైన తీర్మానాలుగా మార్చడం ద్వారా, వాటిని సహకారం చేసే దీపం లాంటి వారని తెలిపారు. 2047నాటికి దేశానికి అమృత కాల సమయమని, మన ప్రతిభావంతులైన యువత ముందు గొప్ప అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించే అవకాశం ఉందన్నారు. రాబోయే 25ఏళ్లలో దేశ ప్రగతితో తమ లక్ష్యాలను అనుసం ధానం చేయటం ద్వారా దేశం కోసం మనస్ఫూర్తిగా పనిచేసేలా యువతకు ఉపాధ్యాయులు స్ఫూర్తి కలిగిస్తారని నమ్ముతున్నట్లు ప్రధాని తెలిపారు.

విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు బహుకరణ

ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు బహూకరణ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని సూజిళ్ళపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థులకు గురువారం ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలను గురువారం బహూకరించారు. గద్దె పుల్లారావు జ్ఞాపకార్థం ఆయన బావ, ప్రముఖ ఎన్నారై పూనాటి రవీంద్ర, ఆయన ధర్మపత్ని తాటి సరోజిని, రావినూతల టైమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలను బహూకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వీరాంజనేయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

గృహాలను ప్రారంభిస్తున్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు

నిరుపేదల కల నెరవేరింది..

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-వేటపాలెం

నిరుపేదల సొంతింటి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. మండల పరిధిలోని చల్లారెడ్డి పాలెం పంచాయతీ, కొంజేటి నగర్ జగనన్న కాలనీలో గురువారం గృహ మహోత్సవ వేడుకల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటి విడతలో రూ.5 లక్షల గహాలను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా నిర్ణయించారన్నారు. ఆ మేరకు జిల్లాలో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సుమారు 50 వేల గహాలను నిర్మించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. చల్లారెడ్డి పాలెం గ్రామంలో జగనన్న కాలనీలో 8.26 ఎకరాల భూమిలో 213 గహాలను మంజూరు చేసి 203 గహాలను పూర్తి చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. జగనన్న కాలనీ పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్సీ, శాసనమండలి విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మంచి పరిపాలన కోసం ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి మద్దతుగా ఉండాలన్నారు. శాసనమండలి సభ్యులు పోతుల సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో పేద అక్కాచెల్లెమ్మల కోసం రూ.10 లక్షల గహాలను నిర్మించడానికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారని చెప్పారు. చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయడం వల్ల జగనన్న కాలనీ సకాలంలో పూర్తయినట్లు చెప్పారు. కాలనీ నిర్మాణానికి కృషి చేసిన అధికారులను కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి చీరాల ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్, చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, గహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్‌నాయక్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్ పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారం చారిత్రాత్మకం

- మంత్రి మేరుగ నాగార్జున- జగనన్న కాలనీని ప్రారంభించిన మంత్రులు

ప్రజాశక్తి-చీమకుర్తి

పేదలకు సొంతింటి కల సాకారం కావడం చారిత్రాత్మకమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. గురువారం స్థానిక కెవిపాలెం రోడ్డులోని జగనన్న కాలనీని ఆయన రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకరబాబు, కలెక్టర్ దినేష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నాగార్జున మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గురువారం కాకినాడలో జగనన్న కాలనీలను లాంఛనంగా ప్రారంభించారన్నారు. చదువు, ఆరోగ్యంతో పాటు స్థిరాస్తి రూపంలో పక్కా ఇళ్ళను అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ దేశచరిత్రలో ఏ రాష్ట్రంలోనూ కనీవినీ ఎరుగని రీతిలో లక్షల సంఖ్యలో పేదోళ్ల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. క్లిష్ట పరిస్థితులలోనూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను కొనసాగించారన్నారు. చీమకుర్తిలో మురుగుకాల్వల నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ జగనన్న లేఅవుట్ల ద్వారా కొత్త ఊళ్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిందని కొనియాడారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఇళ్లను ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం వల్లనే ఇళ్ళ నిర్మాణం పూర్తవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కె.శేఖరరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎస్‌కె. ఫజులుల్లా, మున్సి పల్ మాజీ చైర్మన్ చల్లా అంకులు, వైస్ చైర్మన్ బి.వెంకటరెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్ విజయకుమార్, హౌసింగ్ పీడీ పేరయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ మర్దన్‌అలీ, మద్దిపాడు ఏఎంసి ఛైర్మన్ బంగారుబాబు, తహశీల్దార్ పిన్నిక మధుసూదనరావు, ఎంపిడిఓ రాఘవేంద్రరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు

బాలినేనికి సారీ చెప్పిన ఎమ్మెల్యే టిజెఆర్

మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డికి సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్‌సుధాకరబాబు సభాముఖంగా క్షమాపణ చెప్పారు. గురువారం స్థానిక కెవిపాలెం రోడ్డులోని జగనన్న కాలనీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సభావేదికపై బాలినేని శ్రీనివాసులరెడ్డి రాకపోవడం, అధికారులు నిబంధనలు పాటించకపోవడం పట్ల ఆయన బాలినేని శ్రీనివాసులరెడ్డికి క్షమాపణ చెప్పారు. రేపు పెళ్లి అనగా ఇవ్వాళ ఆహ్వానం ఇస్తే ఎవరూ రారని అధికారులతో అన్నారు. బాలినేని సాదాసీదా నాయకుడు కాదన్నారు. ఆయన దీవెనలు సంతనూతలపాడు నియోజకవర్గంపై ఉన్నాయని, పొరపాట్లు అధికారుల వలన జరిగాయని, పొరపాట్లు జరగకుండా చూసుకుంటామని, సరిదిద్దుకుంటామని చెప్పారు. ఆహ్వానాలు అందరు ఎమ్మెల్యేలకు ఇచ్చి ఉంటే.. అందరూ వచ్చేవారన్నారు.

విచారణ చేస్తున్న అధికారులు

బింగినపల్లి చెరువుకి మురుగునీరు వస్తోందని ఫిర్యాదు

పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని బింగినపల్లి చెరువుకి కూడా మురుగునీరు వస్తున్నాయని ఇటీవల నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్‌కు స్థానికులు ఫిర్యాదుచేశారు. రొయ్యల చెరువు నీరు, ఫ్యాక్టరీల నీరు వస్తున్నాయని ఫిర్యాదు చేయటంతో గురువారం నాడు తహశీల్దార్ సిహెచ్.ఉష ఆధ్వర్యంలో ఇరిగేషన్, మత్స్యశాఖ అధికారుల సమక్షంలో పరిశీలించారు. జాతీయరహదారి వద్ద నుంచి పాత శింగరాయకొండ చెరువు మీదగా బింగినపల్లి చెరువు వరకు అధికారులు పరిశీలించారు. ఫిర్యాదు విషయంలో స్పష్టత తీసుకునేందుకు అధికారులు జాతీయ రహదారి వద్ద ఉన్న ఫ్యాక్టరీల నుంచి పరిశీలించుకుంటూ వెళ్లగా.. రైల్వే ట్రాకు సమీపంలోనే ఒక ఫ్యాక్టరీ వాళ్లు అక్కడే సొంతంగా పొలాలు కొనుగోలు చేసుకొని మురుగునీటిని ఆ భూముల్లోకే వదులుతున్నాయి. ఆబోతు కాలువ నుంచి బింగినపల్లి చెరువుకి ఎక్కడా ఫ్యాక్టరీల నీరు కలవడం లేదని అధికారులు గుర్తించారు. అక్కడ నుంచి బింగినపల్లి రైతులతో అధికారులు సమావేశమై చెరువుకు వచ్చే మురుగునీరు ఎక్కడి నుంచి వస్తున్నాయి అనేది స్పష్టంగా చెప్పాలని సూచించారు. చెరువుకు పక్కనే ఉన్న రొయ్యల చెరువుల నీరు కూడా వస్తున్నాయని చెప్పడంతో అక్కడికి కూడా వెళ్లి అధికారులు పరిశీలించారు. అక్కడా కూడా నుంచి కూడా కలుషిత నీరు రావడం లేదని తేల్చారు. అయినప్పటికీ ఆబోతు వరవాలో ఉన్న నీటిని అధికారులు తీసుకొని పరిశీలనకు పంపుతామని తెలిపారు. వీరి వెంట వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, ఆర్‌ఐ తిరుమలరావు, వీఆర్వో బలరామిరెడ్డి, మత్స్యశాఖ అధికారి సాయివర్షిని, ఇరిగేషన్ శాఖ అధికారులు ఉన్నారు.

విద్యుత్ భారాలను ప్రతిఘటించండి..

ప్రజా బ్యాలెట్‌ను నిర్వహించిన వామపక్ష పార్టీలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యుత్ సంస్కరణలను స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రతిఘటించాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చాయి. స్థానిక కలెక్టరేట్ వద్ద గురువారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఎం జిల్లా నాయకులు చీకటి శ్రీనివాసరావు, సిపిఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పి వర్ధ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు ప్రజలకు షాక్ కొడుతున్నాయని, పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారన్నారు. ప్రజల కళ్ళు కప్పి దొడ్డి దారిన సర్దుబాటు ఛార్జీలతో పాటు అనేక రకాలైన ఛార్జీలు అడ్డగోలుగా పెంచుతున్నారని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2022 విద్యుత్ విద్యుత్ సంస్కరణను రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా అమలుపరుస్తూ ప్రజలు నడ్డి విరుస్తుందన్నారు. గత పదేళ్ల నుంచి వాడుకున్న విద్యుత్‌కు బిల్లులు కట్టినా, మళ్లీ కట్టాలని ఆరువేల కోట్ల రూపాయలు భారం వేశారన్నారు. మాట తప్పిన జగన్ ప్రభుత్వం సామాన్యులను దోచి కార్పొరేట్ల జేబులు నింపుతుందన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించి ఉచిత విద్యుత్‌కు ఎసరు పెట్టబోతున్నారన్నారు. చిరు వ్యాపారులకు రేట్లు విపరీతంగా పెంచుతూ వ్యాపార సంస్థలు పరిశ్రమలపై పెనుభారం మోపుతున్నారన్నారు. ఇప్పుడు ప్రతి ఇల్లు, షాపుకు స్మార్ట్ మీటర్లు పెట్టబోతున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో విద్యుత్ వారాలు మోయలేమని ప్రజల గగ్గోలు పెడుతున్న క్రరు కాల్చి వాత పెట్టిన సందర్భంగా ఉందన్నారు. విద్యుత్ భారాలు తగ్గించాలని, విద్యుత్ సంస్కరణలు ఆపాలని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటును వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీలు చేపట్టిన విద్యుత్ ప్రజా ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, జిల్లా నాయకులు పి.కల్పన, తంబి శ్రీనివాసులు, సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, సిపిఐ నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, జిల్లా నాయకులు ఉప్పుటూరు ప్రకాష్ రావు, ఎస్‌డి సర్దార్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, జి పిచ్చయ్య, వి హనుమా రెడ్డి, సిపిఐ (ఎంఎల్) జిల్లా నాయకులు ఎస్ లలిత కుమారి, ఎంఎస్ సాయి, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమొక్రసీ నాయకులు రాజశేఖర్, నరసింహారావు, వామపక్ష పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒంగోలు, కలెక్టరేట్ వద్ద ప్రజాబ్యాలెట్ నిర్వహిస్తున్న నాయకులు

నాగులుప్పలపాడు: ప్రభుత్వం ఆవలంబిస్తున్న కరెంట్ బిల్లుల సర్దుబాటు కార్యక్రమం ప్రజలకు భారంగా మారనుందని సిపిఐఎం జిల్లానాయకులు జె జయంతిబాబు పేర్కొన్నారు. గురువారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విద్యుత్ భారాలను వ్యతిరేకిస్తూ సిపియం ఆధ్వర్యంలో అక్టోబరు 6నుండి 16వరకు వాడలా వాడలా నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా మండలకేంద్రమైన నాగులుప్పలపాడులో ప్రజాబ్యాలెట్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి శ్రీకాంత్, జి.బసవపున్నయ్య, ప్రభుదాస్, కె.శ్రీను, అంకమ్మ పాల్గొన్నారు.

సంతనూతలపాడు: ఈ నెల 9 నుండి 16 వరకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ ఛార్జీల భారాలకు వ్యతిరేకంగా ప్రచార ఆందోళన కార్యక్రమాలలో భాగంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా ప్రజా బ్యాలెట్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలందరూ ఈ బ్యాలెట్ లో స్వచ్ఛందంగా పాల్గొని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బంకా సుబ్బారావు, నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు కోదాటి కోటేశ్వరరావు, కలిచేటి హనుమంతరావు, అద్దంకి భగత్‌సింగ్, ముద్రగడ సుబ్రహ్మణ్యం, తేళ్ల ప్రభుదాసు, తుళ్లూరి సుబ్బారావు, షేక్ నాయక్, రాంకూర్ జార్జి, అన్నవరపు శేషారావు, యు.రాజు పాల్గొన్నారు.

శింగరాయకొండ: పెరిగిన కరెంటు బిల్లులతో జనాలు గగ్గోలు పెడుతున్నారని.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసాలపై గురువారం నాడు శింగరాయకొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు టంగుటూరి రాము, సిపిఐ నాయకులు కే వీరారెడ్డి, షేక్ జాకీహుస్సేన్, సిపిఐ ఎంఎల్ డెమొక్రసీ నాయకులు కే నాంచార్లు, అంబేద్కర్ పీపుల్స్ జేపీసీ జాతీయ అధ్యక్షులు అంబటి కొండలరావు పాల్గొన్నారు.

దర్శి: సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాబ్యాలెట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శులు తాండవ రంగారావు, రమేష్‌బాబు అన్నారు. గురువారం స్థానిక గుజ్జల సరళాదేవి భవన్‌లో ఇందుకు సంబంధించి కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు హనుమంతరావు, జూపల్లి కోటేశ్వరరావు, కేవీ పిచ్చయ్య, కరుణానిధి పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో ప్రజా బ్యాలెట్